


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

బకాయిలు చెల్లించాలని కోరితే దాడి చేస్తారా? వ్యాపారులపై వైసీపీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారు. బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందారు. రోడ్డు వేయాలని కోరితే కానిస్టేబుల్‌పై కేసు పెట్టి సస్పెండ్ చేశారు. ప్రతి చోటా రోజుకో ఘోరం.. ఇదీ రాష్ట్రంలో పరిస్థితి. వైసీపీకి ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పడం ఖాయం. - టీడీపీ అధినేత చంద్రబాబు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## దగాపడ్డ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సంబరాలెందుకు జగన్‌రెడ్డీ

- నాలుగేళ్లలో రూ 1,70,769 కోట్లు ఇస్తే రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి?
- రైతులు అప్పుల్లో ఎందుకు కూరుకుపోయారు?
- ఆంధ్రప్రదేశ్‌లో అబద్ధాల పోటీ నడుస్తోంది..
- ధ్వజమెత్తిన యనమల రామకృష్ణుడు



8

రాష్ట్రంలో అన్ని విధాలా నష్టపోయిన రైతులు ఆదుకునే దిక్కు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే రైతు దినోత్సవం పేరిట ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాటి పుల్లారావు నిలదీశారు. తప్పుడు నిర్ణయాలతో వ్యవసాయ వృద్ధిని, ఉత్పాదకతను దిగజార్చి, రైతులను అప్పుల ఊబిలో ముంచేసి, సంబరాలు చేసుకోవటానికి మనసెలా వచ్చిందన్నారు.

- జగన్ అసమర్థ పాలనతో సంక్షోభంలో వ్యవసాయం
- పంటల బీమా, గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్డునపడే పరిస్థితికి వచ్చారు
- ఆత్మహత్యల్లో, రైతులప్పుల్లో రాష్ట్రానిదే అగ్రస్థానం
- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



12

## ఉప్పురైతులకు
# సబ్సిడీపై విద్యుత్



- ఉప్పు నిల్వకోసం తీరప్రాంతంలో షెడ్లు నిర్మిస్తాం
- రైతులకు ఇచ్చినవిధంగానే అన్ని సబ్సిడీలు ఇస్తాం
- ఉప్పురైతులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

4

## రాష్ట్రంలో
# రోజుకో ఘోరం

- ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం
- ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శ



అమరావతి: రాష్ట్రంలో రోజుకో ఘోరం జరుగుతోందని, ప్రతిచోటా ప్రభుత్వ టెర్రరిజమేకనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. రోడ్డడిగిన కానిస్టేబుల్ సస్పెన్షన్,పెన్షన్ అడిగిన మహిళపై కేసు, వస్త్ర వ్యాపారులపై వైసీపీ రౌడీల దాడి ఘటనలను ఖండిస్తూ చంద్రబాబు నాయుడు శనివారం ట్వీట్‌చేశారు. బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరానికి చెందిన చేనేత వర్గానికి చెందిన వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైసీపీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారు. బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందారు. రోడ్డువేయమని ఉప ముఖ్యమంత్రిని అడిగిన పాపానికి చిత్తూరు జిల్లాలో దళితవర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టారు. సస్పెండ్‌చేశారు. ప్రకాశం జిల్లాలో పింఛను డబ్బు అడిగిన వితంతు మహిళపై కేసుపెట్టారు. రోజుకో ఘోరం... ప్రతిచోటా ప్రభుత్వ టెర్రరిజం. ఇదీ రాష్ట్రంలో పరిస్థితి. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసుశాఖను వైసీపీ అనుబంధ విభాగంగా మార్చిన దుస్థితే ఈ పరిస్థితికి కారణం. ఈ ప్రభుత్వానికి తమ పోకడలపై ప్రజలు ఏమనుకుంటారో అనిలేదు.సమాజం గమనిస్తోందనీ లేదు. ఈ వైసీపీ ప్రభుత్వ పాపాలకు ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పడం మాత్రం ఖాయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మరో అవినీతి అనకొండగా మారిన
# మంత్రి అప్పలరాజు



సాధారణ సైజులో ఉండే పాము కప్పల్ని, ఎలుకల్ని మింగుతుంది. గొర్రెల్ని, బర్రెల్ని కూడా మింగే జాతి పాముల్ని అనకొండలు అంటారు. జగన్ రెడ్డి పాలనలో ఈ అనకొండల సంఖ్య నానాటికి అతి వేగంగా పెరుగుతోంది. ఆవు చేలో మేస్తే.. దూడ గట్టున మేస్తుందా? బాసే అనకొండ అయితే భజనగణం తక్కువ తింటారా? అందునా.. అధికార చరమాంకంలో ఉన్నామని స్పష్టమైనప్పుడు ఈ అనకొండల ఆకలికి హద్దులే ఉండవు.

7

- తాజా 'చీదర' వ్యవహారాలు
- రూ. 40 కోట్ల లాడ్జీ రూ.12 కోట్లకే కొట్టేసిన వైనం
- పలాసలో 200కు పైగా కబ్జాలు
- కేపీ రోడ్డు విస్తరణ పనుల్లో భారీ వసూళ్లు
- గిరిజన భూములపై కన్నేసిన చీదరతనం

యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1968.9 కి.మీ. | 8-7-2023 నడిచిన దూరం: 18.6 కి.మీ.



చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 150వ రోజు




## 08-07-2023

**బంగారుపాలెం, కావలి అసెంబ్లీ నియోజకవర్గం (శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా).**
**వయసు తగ్గిపోయిందని పెన్షన్ తీసేయడం ఏమిటి తుగ్లక్ రెడ్డీ?!**

ఈరోజు అల్లూరు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. జనవరి 27న కుప్పం వరదరాజ స్వామి పాదాలచెంత నుంచి ప్రారంభమైన యువగళం ఈరోజు 150వరోజుకు చేరుకోవడం ఆనందంగా ఉంది. మార్గమధ్యలో పేరంగుంటకు చెందిన పద్మావతి అనే అక్క మాట్లాడుతూ... మా గ్రామ పొలాలకు వెళ్లాలంటే పైడేరు వాగు దాటుకొని వెళ్లాలి. ఈ వాగుపై రూ.3కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి టిడిపి హయాంలో శంకుస్థాపన కూడా చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టించుకోకుండా వదిలేశారు. వరదల సమయంలో ఈ వాగు ప్రమాదకరంగా మారుతోంది. మా అత్త వాగులో పడి ప్రాణాలు కోల్పోయింది. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదని వాపోయింది. గ్రద్దకుంటకు చెందిన తోట శ్రీహరి తమ కష్టాలను చెబుతూ... గత ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు పథకం కింద 30లక్షల వ్యయంతో సాగునీటి కాల్వల్లో పూడికతీత, కాల్వల మరమ్మతు పనులు, మరో 30లక్షలతో గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేశాను. నాలుగేళ్లుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా వేధిస్తోంది. కోర్టు ఆదేశాలిచ్చినా బిల్లులు ఇవ్వడం లేదు. వడ్డీకి తెచ్చి పనులు చేయడంతో అప్పులవారి నుంచి తీవ్ర వత్తిడి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశాడు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వాన దివాలాకోరు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు 1.30 లక్షల కోట్ల బిల్లులు బకాయిపడింది. సైకో సిఎం మొహం చూసి పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ ప్రభుత్వాన్ని నమ్మి పనులు చేసిన ఎందరో కాంట్రాక్టర్లు అప్పులపాలై ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రంలో మళ్ళీ పాలన గాడిలో పడి, అభివృద్ధి రథచక్రాలు ముందుకు సాగుతాయి.

పాదయాత్ర దారిలో ఉడిపిగుంటకు చెందిన సరోజనమ్మ తమ బాధను తెలియజేస్తూ... నాకు వైసిపి ప్రభుత్వం వచ్చాక సెంటు పట్టా ఇచ్చారు, స్థలం చూపించాలని అడిగితే రెండేళ్లు కాలయాపన చేసి, ఇప్పుడు నిష్కారణంగా నా పట్టా రద్దుచేసి మరొకరికి కేటాయించారని చెప్పింది. రమణమ్మ తమ గోడు విన్నిస్తూ... నాకు చంద్రబాబు హయాంలో పెన్షన్ మంజూరైంది. జగన్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్ల క్రితం నా పెన్షన్ తొలగించారు. నాలుగు సార్లు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోలేదు. అడిగితే వయసు తక్కువ అని అంటున్నారు, నా వయసు 68 ఏళ్లు. కుంటిసాకులతో పెన్షన్ తొలగిస్తే మా లాంటి వాళ్లు ఎలా బతకాలని కన్నీళ్ల పర్యంతమైంది. రాష్ట్రంలో కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్ రెడ్డి రివర్స్ పాలనకు ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి? ఏడెనిమిదేళ్లుగా పెన్షన్ తీసుకుంటున్న అవ్వకు హఠాత్తుగా వయసు తగ్గిపోవడం ఈ తుగ్లక్ పాలనలో మాత్రమే సాధ్యం.

ఇస్కపల్లిలో ఉప్పు రైతులతో సమావేశమై వారి సాధకబాధకాలు విన్నాను. పంగులూరి వెంకయ్య మాట్లాడుతూ... 52 మంది రైతులం 254 ఎకరాల్లో ఉప్పు సాగు చేస్తున్నాం. తీసిన ఉప్పును తీసుకెళ్లడానికి రోడ్లు లేక వ్యాపారులు రావడం లేదు. టీడీపీ హయాంలో వేసిన రోడ్లు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. రమణయ్య మాట్లాడుతూ... అల్లూరు మండలంలో సుమారు 10వేలమంది ఉప్పు రైతులు ఉన్నారు. ఉప్పు భూములకు పట్టాలిచ్చి హక్కులు కల్పిస్తే బ్యాంకుల నుంచి రుణం తీసుకోవడానికి సౌలభ్యంగా ఉంటుందని తెలిపాడు. పంగులూరు సుధాకర్ మాట్లాడుతూ... వర్షాలు వస్తే ఉప్పంతా కరిగిపోయి నష్టాల పాలవుతున్నాం, మాకు బీమా సౌకర్యం కల్పించాలని కోరాడు. ఇస్కపల్లికి చెందిన వెంకటయ్య మాట్లాడుతూ... ఉప్పుమడుగుల దగ్గర తాగునీరు లేక ఇంటిదగ్గర నుంచి తీసుకెళ్లాల్సి వస్తోంది. మాకు రోడ్లు, తాగునీటి వసతి కల్పించాలని కోరాడు. తూర్పుగోగులపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం తమ కష్టాలను చెబుతూ... ఉప్పు రైతులకు గతంలో 2వేలు వచ్చే బిల్లు ఇప్పుడు 10 వేలు వస్తోంది. భారీగా వస్తున్న విద్యుత్ బిల్లులు భారంగా మారాయని ఆవేదన వ్యక్తంచేశాడు. జగన్ అరాచకపాలనలో ఏ వర్గమూ ప్రశాంతంగా జీవనం సాగించే పరిస్థితులు లేవు. నాలుగేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుంది. రాబోయే చంద్రన్న ప్రభుత్వం కరెంటు బిల్లులతోపాటు అన్నిరకాల పన్నులను పునఃసమీక్షించి ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం
దూరం: 1968.9 కి.మీ.
ఈరోజు నడిచిన
దూరం: 18.6 కి.మీ.
151వ రోజు పాదయాత్ర వివరాలు (9-7-2023):
కావలి అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా)
సాయంత్రం
2.00 - బంగారుపాలెం క్యాంప్ సైట్‌లో బిసిలతో ముఖాముఖి.
4.00 - బంగారుపాలెం నుంచి పాదయాత్ర ప్రారంభం.
4.45 - వడ్డిపాలెంలో గ్రామస్తులతో సమావేశం.
5.45 - జువ్వలదిన్నెలో అమరజీవి పొట్టిశ్రీరాములు గృహం సందర్శన.
6.15 - చిప్పలేరు బ్రిడ్జి వద్ద స్థానికులతో మాటామంతీ.
6.45 - ఆదినారాయణ పురంలో స్థానికులతో సమావేశం.
7.15 - అన్నగారిపాలెంలో స్థానికులతో సమావేశం.
7.45 - ఒట్టూరు క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
9.15 - నడింపల్లి క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
9.45 - మామిళ్లదరువులో స్థానికులతో సమావేశం.
10.30 - పువ్వులదరువులో స్థానికులతో సమావేశం.
10.40 - చినసట్టు-పెదసట్టు క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
10.55 - తుమ్మలపెంట విడిది కేంద్రంలో బస.



### సాహసవంతుడు

భారతదేశం బయట నిర్మించిన
తొలి తెలుగు చలనచిత్రంగా
అన్న ఎన్.టి.ఆర్. 1978 లో నటించిన
"సాహసవంతుడు" చిత్రం
చరిత్రలో నిలిచిపోయింది

- టి.డి.జనార్ధన్

### రైతు, మహిళ, యువజన సంఘాలు

**మన చంద్రన్న**
అభివృద్ధి, సంక్షేమ విజనరీ

కుప్పంలో రైతు, మహిళ, యువజన సంఘాలు
ఏర్పరిచి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి
స్వయం అభివృద్ధికి శ్రీకారం చుట్టారు
మన చంద్రన్న
- టి.డి. జనార్ధన్



## జనమే నా బలం.. బలగం

**-యువగళం 150 రోజులు పూర్తి అయిన సందర్భంగా నారా లోకేష్ భావోద్వేగం**

**- పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ సందేశం**

నాలుగేళ్ల క్రితం జనం ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కరోనా వైరస్ కంటే ప్రమాదకరమైన జగనోరా వైరస్ సోకింది. అభివృద్ధి లేదు. విధ్వంసం తీవ్రమైంది. ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం దోపిడీ దొంగల తీరుగా మారింది. ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేశారు. సైకో పాలకులపై ప్రజల్ని చైతన్యం చేయడానికి సరిగ్గా ఐదు నెలల క్రితం కుప్పంలో తొలి అడుగు వేశాను. నా యువగళం.. జనగళమైంది. యువత తమ భవిత కోసం సైన్యమై నా వెంట నడుస్తున్నారు. ప్రజల కష్టాలు చూశాను. కన్నీళ్లు తుడిచాను. సకలవర్గాలు సైకోపాలన బాధితులయ్యారు. అందరికీ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చాను. అడుగడుగునా అడ్డంకులు, సైకో సర్కారు వేధింపులను అధిగమించి యువగళం పాదయాత్రని జనం జైత్రయాత్ర చేశారు. జనమే బలమై, బలగమై యువగళం పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకుంది. ప్రభుత్వ సైకో చర్యలపై ప్రజల్ని చైతన్యం చేసేందుకు ఆరంభించిన యువగళం జన ప్రభంజనమైంది. యువగళం అప్రతిహత ప్రయాణంలో భాగమైన ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, యువగళం కమిటీలు, వలంటీర్లు, భద్రతాసిబ్బంది, మీడియాకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ ప్రేమని పొందాను.మీ ఆప్యాయతని అందుకున్నాను. మీ ఆతిథ్యం స్వీకరించాను. మీ సమస్యలు పరిష్కరించి, అందరికీ అండగా నిలిచి రుణం తీర్చుకుంటాను.

# అల్లూరులో యువగళానికి పోటెత్తిన జనం!

## 150వరోజుకు చేరిన యువగళం పాదయాత్ర ◆ యువనేతకు కావలి ప్రజల ఆత్మీయస్వాగతం



కావలి: రాష్ట్రంలో అరాచకపాలనను అంత మొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కావలి అసెంబ్లీ నియోజకవర్గం జనం పోటెత్తారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం శనివారానికి 150వ రోజుకు చేరుకుంది. అల్లూరులో భారీఎత్తున ప్రజలు, టీడిపి నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి తరలివచ్చి యువ నేతకు అపూర్వస్వాగతం పలికారు. విచిత్ర వేషధార ణలు, డప్పుశబ్దాలు, బాణాసంచా మోతలతో అల్లూ రు పట్టణం దద్దరిల్లింది. అల్లూరులో శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో యువనేత లోకేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించగా, స్థానిక ప్రజలు రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్‌కి అభి వాదం చేశారు. మహిళలు, యువత, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయి,విద్యుత్‌ఛార్జీలు విపరీతంగా పెంచేశారు, సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకి ఇరువైపులా షాపులు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇస్కపల్లిలో ఉప్పురైతులతో సమా వేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. అల్లూరు నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఇస్కపల్లి తూము, ఉడిపిగుంట, సింగారెడ్డి దిన్నె, ఊదూరు గుంట, ఎర్రప్పగుంట, ఇస్కపల్లి, పాతపాలెం, తాటిచెట్లపాలెం మీదుగా బంగారుపాలెం క్యాంప్ సైట్ కు చేరుకుంది. 150వరోజు యువనేత లోకేష్ 18.6 కి.మీ.పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1968.9 కి.మీ.లు పూర్తయింది.





### యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

#### వయసు తక్కువని పెన్షన్ తొలగించారు

నాకు చంద్రబాబు హయాంలో పెన్షన్ మంజూరైంది. వైసిపి ప్రభుత్వం వచ్చాక రెండేళ్ల క్రితం నా పెన్షన్ తొలగించారు. నాలుగు సార్లు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వంలోనూ రూ.2,250 ఇచ్చే వరకు వచ్చింది. రూ.2,500లకు పెంచిన సమయంలో నా పెన్షన్ తొలగించారు. అడిగితే వయసు తక్కువ అని అంటున్నారు, నా వయసు 68 ఏళ్లు. కుంటిసాకులతో పెన్షన్ తొలగిస్తే మా లాంటి వాళ్లు ఎలా బతకాలి?

- ఎమ్.రమణమ్మ, ఉడిపిగుంట

#### ధాన్యండబ్బు ఎగ్గొట్టిన వ్యక్తికి కొమ్ము కాస్తున్నారు!

2021లో మేము కూచిపూడి సురేష్ అనే వ్యాపారికి వడ్లు అమ్మాను. మా గ్రామంలోని రైతుల నుండి రూ.75 లక్షల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఆ వ్యక్తి సొమ్ము చెల్లించడం లేదు. దీనిపై మంత్రి అనిల్ కుమార్ ను కలిసి సమస్య చెప్తే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పోలీసులు హైదరా బాద్ వెళ్లిఅతడిని పట్టుకుని ఒత్తిళ్లు ఉన్నాయని వదిలేశారు. అప్పులు చేసి పంటపండించుకుంటే మా పొట్టకొట్టి పారిపోయాడు.

-ఎస్.వెంకటసుబ్బయ్య, బట్రకాగొల్లు, అల్లూరు మండలం

#### బ్రిడ్జి నిర్మించకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం!

మాగ్రామంలోని పైడేరు వాగుపై ఎన్నో ఏళ్లుగా బ్రిడ్జిలేక ఇబ్బంది పడుతున్నాం. పొలా లకు వెళ్లాలంటే పైడేరి వాగును దాటుకుని వెళ్లాలి. టీడీపీ హయాంలో 2019లో రూ.3 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ ప్రభుత్వం మారాక దాన్ని పట్టించుకోలేదు. ఇప్పటివరకు ఆవాగులోపడి 30 మూగ జీవాలు మృతి చెందాయి. మా అత్త కూడా పడిపోయి చనిపోయింది. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడం లేదు.

- వేలమూరి పద్మావతి, పేరంగుంట గ్రామం, అల్లూరు మండలం

## అగ్రకులాల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

164 99% హామీల అమలు అంటే ఇదేనా?




అగ్ర కులాలు

**అగ్ర కులాల సంక్షేమం**

- అన్ని అగ్ర కులాల (క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ తదితర) వారికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం.

నేడు

కార్పొరేషన్‌లు పేపర్లకే పరిమితం.. నాలుగేళ్లలో ఒక్క రుణం కానీ, సబ్సిడీ కానీ ఇచ్చింది శూన్యం.

**అగ్ర కులాలను వంచించిన జాదూ.. జగన్**

చైతన్యరథం

# ఉప్పురైతులకు సబ్సిడీపై విద్యుత్





- ఉప్పు నిల్వకోసం తీరప్రాంతంలో షెడ్లు నిర్మిస్తాం
- రైతులకు ఇచ్చినవిధంగానే అన్ని సబ్సిడీలు ఇస్తాం
- ఉప్పురైతులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

కావలి: జగన్ పాలనలో ఉప్పు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఉప్పు రైతులను కోలుకోలేని దెబ్బ తీసాడు, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో మాదిరిగా రాయితీపై విద్యుత్ అందిస్తాం, జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కావలి నియోజకవర్గంలో ఇస్కపాలెంలో ఉప్పురైతులతో నిర్వహించిన సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతులు పొలాల వద్దే నిల్వ చేసుకునే విధంగా షెడ్లు నిర్మాణం చేస్తాం. వరదలు, వర్షాలు వచ్చి ఉప్పు రైతులు నష్టపోయినప్పుడు ఇన్సూరెన్స్ కల్పించే అంశం పై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఉప్పుపండించే ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు కల్పిస్తాం. ఇతర రైతులకు ఇచ్చినట్టే సబ్సిడీలు అందిస్తాం. ట్రాక్టర్లు, ఇతర పనిముట్లు అందిస్తాం.

### ఉప్పురైతులకు పట్టాలిచ్చే అంశాన్ని పరిశీలిస్తాం!

150వ రోజు ఉప్పు రైతులతో సమావేశం పెట్టుకోవడం నాకు సంతోషంగా ఉంది. ఉప్పు లేనిదే కూర రుచి ఉండదు. ఉప్పు సత్యాగ్రహం చేసినప్పుడు గాంధీ గారు ఈ ప్రాంతానికి వచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తక్కువ ధరకే ఉప్పు రైతులకి విద్యుత్ అందజేశారు. నేను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఉప్పు సాగు చేసే పొలాలకు రోడ్లు కూడా వేసాం. ఉప్పు సాగు రైతులకు పట్టాలు ఇచ్చే అంశం పై పార్టీలో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూమి కూడా ఉందని చెబుతున్నారు. దీని పై పూర్తి వివరాలు తీసుకొని స్పందిస్తా.

### ఉప్పుసాగు రైతులు మాట్లాడుతూ...

జగన్ పరిపాలన వచ్చిన తరువాత ఉప్పు సాగు చేస్తున్న రైతులకి కనీస సాయం అందడం లేదు.



విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఉప్పు రైతులను జగన్ ప్రభుత్వం దోచుకుంటుంది. పండించిన ప్రతి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ ఉంది. ఉప్పుకి మాత్రం ఇన్సూరెన్స్ లేదు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే ఉప్పు నిల్వ చేసుకోవడానికి షెడ్లు ఏర్పాటు చేయాలి. పండించిన ఉప్పు తీసుకువెళ్ళడానికి రోడ్లు లేవు. ఎన్నో ఏళ్లుగా ఉప్పు సాగు చేసుకుంటున్నాం, మాకు పట్టాలు ఇప్పించాలి.

## అన్నీ సమస్యలే: అల్లూరు మండల ప్రజలు

కావలి నియోజకవర్గం అల్లూరు మండలం గోగులపల్లి, సింగంపేట గ్రామాల ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తూర్పుగోగులపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో 5 గ్రామాలు ఉన్నాయి.ఈ గ్రామాల్లో గతంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం ప్రారంభించగా, ప్రభుత్వం మారాక ముందుకు సాగలేదు. గోపాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి తూర్పు గోగులపల్లి వరకు మెయిన్ రోడ్డు పనులు పూర్తిచేయాలి.తూర్పుగోగులపల్లి పంచాయితీలో ఇళ్లులేని వారికి ఇళ్లు మంజూరు చేయాలి.దళితవాడలో శ్మశానానికి దారిలేదు, అక్కడ రోడ్డు నిర్మించాలి.అల్లూరుకు 4 కి.మీ.ల దూరంలో ఉన్న సింగంపేటను మున్సిపాలిటీలో కలపవద్దు.4వేల జనాభా కలిగిన మా గ్రామంలో 2వేలమంది నిరుపేద గిరిజనులు ఉన్నారు.మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల నరేగా పనులు కోల్పోవడంతోపాటు అధిక పన్నులు చెల్లించుకోలేక ఇబ్బంది పడుతున్నాం.గత నాలుగేళ్లుగా గ్రామంలోని చెలికసంఘం గిరిజన కాలనీకి తాగునీరు రానీయకుండా నిలిపివేశారు.

### పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లుగా స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారు.శివారు గ్రామాల ప్రజల అభిప్రాయంతో సంబంధం లేకుండా పన్నుల బాదుడు కోసం మున్సిపాలిటీల్లో విలీనం చేశారు.ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన 33,502 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తాం.ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.ప్రతి ఇంటికీ కుళాయి అందజేసి 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.విలీన గ్రామాల సమస్యపై మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటాం.

## పూర్తయిన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయటం లేదు

### ఉడిపిగుంట గ్రామస్తులు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఉడిపిగుంట గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో గత ప్రభుత్వంలో 2 కి.మీ. వరకు రోడ్లు పూర్తిచేశారు. ప్రభుత్వం మారిన తర్వాత మిగిలిన రోడ్డుపనులు పూర్తిచేయకుండా వదిలివేశారు.గ్రామంలో ఇళ్లస్థలాలు మంజూరుచేసిన వారికి పట్టాలు ఇవ్వలేదు, పూర్తయిన గృహాలకు బిల్లులు మంజూరు చేయడం లేదు.వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండి, విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతున్నాయి.వ్యవసాయపనులు లేని సమయంలో వలసలు వెళ్లాల్సి వస్తోంది, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలి.కొత్తగా నిర్మించిన కాలనీలకు సిసి రోడ్లు నిర్మించాలి.

### అన్ని సమస్యలూ తీరుస్తాం

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామీణాభివృద్ధి పూర్తిగా పడకేసింది. గ్రామసీమలను వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది.గత టిడిపి ప్రభుత్వ హయాంలో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం.పేదలు నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు మంజూరు చేయకపోవడం దారుణం, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ బిల్లులు అందజేస్తాం. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజి, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.



మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది: ఊదూరుగుంట ప్రజలు



కావలి నియోజకవర్గం ఊదూరుగుంట ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది, వచ్చే నీరు కూడా కలుషితమై వస్తోంది. గ్రామంలో 2కి.మీ.ల సిసి రోడ్డు నిర్మించాలి. గ్రామంలో 150 గిరిజన కుటుంబాలు ఉన్నాయి, ఇళ్లబిల్లులు నాలుగేళ్లయినా చెల్లించలేదు. గిరిజన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇళ్లులేని వారికి ఇళు మంజూరుచేయాలి.ఉపాధి హామీ పనులు లేక గ్రామంలోని ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు, మాకు పనులు కల్పించాలి.

**శాశ్వత పరిష్కారం చూపుతాం**

పేదల పక్షపాతినని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి పేదలపై కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టుకున్నారని బిల్లులు నిలిపివేయడం సిఎం సైకో చర్యలకు నిదర్శనం. గ్రామాల్లో గుక్కెడు మంచినీళ్లు అందించలేని దివాలాకోరు ప్రభుత్వం రాజ్యమేలడం దౌర్భాగ్యం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేస్తాం. వ్యవసాయానికి ఉపాధి సామీ పథకాన్ని అనుసంధానం చేసి పనులు కల్పిస్తాం.ప్రతి ఇంటికి కుళాయి అందజేసి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

# సీసీ రోడ్లు నిర్మించాలి: ఎర్రప్పగుంట గ్రామస్తులు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఎర్రప్పగుంట గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో కి.మీ. వరకు రోడ్డు సరిగా లేదు, సిసి రోడ్డు నిర్మించాలి.తాగునీరు వారానికి ఒకరోజు వస్తున్నాయి, నిత్యం పనులకు వెళ్లే మేము నీటికి ఇబ్బంది పడుతున్నాం.కాలనీలో ఇళ్లస్థలాలు ఇవ్వకపోగా, సొంతస్థలాలు ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేయడం లేదు.మీరు అదికారంలోకి వచ్చాక మా గ్రామసమస్యలు పరిష్కరించండి.

**ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. పంచాయితీల అభివృద్ధికి ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన రూ.8,660కోట్ల నిధులను దారిమళ్లించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని పరిస్థితి నెలకొంది.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కేంద్రం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వ స్థానంలో ఉంది. సెంటు పట్టాల పేరుతో అడ్డగోలు దోపిడీ తప్ప, పేదవాడికి ఇళ్లు నిర్మించడంలో ఈ ప్రభుత్వానికి శ్రద్ధలేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.ఇళ్లు లేని పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.



## సురక్షిత ప్రాంతంలో ఇళ్లు కట్టించి ఇవ్వాలి

### పాతపాలెం గ్రామస్తులు

కావలి నియోజకవర్గం పాతపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం సముద్ర తీరానికి దగ్గరగా ఉండడంతో అలలు మా గ్రామం మీదకు వస్తున్నాయి. ప్రమాదపుటంచున మేం బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్నాం. గతంలో ఎన్నోసార్లు అలల ధాటికి మా నివాసాలు కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయి.మాకు సురక్షిత ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టించాలి. మా గ్రామంలో విద్యుత్ స్థంభాలు పూర్తిగా పాడైపోయాయి. వైర్లు తెగి రోడ్లు మీద పడుతున్నాయి, కొత్త విద్యుత్ లైన్లు వేసి మా ప్రాణాలు కాపాడాలి.

**అధికారంలోని రాగానే కష్టాలు తీరుస్తాం**

వైసిపి నాయకులకు తీరప్రాంత ప్రజల ఓట్లపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదు.సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజల కష్టాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి వచ్చాక వెంటనే పాతపాలెం గ్రామస్తులకు సురక్షిత ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇస్తాం.గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## గ్రామంలోకి సముద్రపు నీరు వస్తోంది

### తాటిచెట్లపాలెం గ్రామస్తులు

కావలి నియోజకవర్గం తాటిచెట్లపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం సముద్రానికి 150 మీటర్ల దూరంలోనే ఉంది.మా గ్రామానికి 3కిలో మీటర్ల దూరంలో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తున్నారు. సముద్రం ఒడ్డునుండి కిలోమీటరు లోతు వరకు నిర్మాణాలు చేస్తున్నారు. సముద్రం ఆటుపోట్లు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనుల వల్ల మా గ్రామంలోకి నీరు వచ్చేస్తోంది.మా పంచాయతీలో 3వేల కుటుంబాలు ఉన్నాయి. మా గ్రామానికి, మాకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవాలి.

**రక్షణ కల్పిస్తాం**

సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రమాదాలు జరిగేవరకు మీనమేషాలు లెక్కించడం సబబుకాదు. టిడిపి అధికారంలోకి వచ్చాక తీరప్రాంత ప్రజల రక్షణకు చర్యలు తీసుకుంటాం.

# బకింగ్ హామ్ కెనాల్ పై బ్రిడ్జి నిర్మించాలి

### బంగారుపాలెం మత్స్యకారులు

కావలి అసెంబ్లీ నియోజకవర్గం బంగారుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామం సముద్ర తీరానికి అతి సమీపంలో ఉంది.గ్రామంలోని వారంతా చేపలవేటే జీవనాధారంగా బతుకుతున్నాం.అలిచర్ల బంగారు పాలెం,తీరప్రాంతాల నుండి వేటకు వెళ్లడానికి బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మించాలి.పిషింగ్ హార్బర్ నుండి పాతకడపాలెం వరకు రోడ్డు నిర్మించాలి. కడలూరు-తమిళనాడు మధ్య పెద్దబోట్లతో తమిళనాడు మత్స్యకారులు మా ప్రాంతంలోకి వచ్చి చేపల వేట సాగిస్తున్నారు. దీనివల్ల మా జీవనాధారం దెబ్బతింటోంది.తమిళ జాలర్లను ఏపీ తీర ప్రాంతంలోకి రాకుండా చర్యలుతీసుకోవాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

**అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

సముద్రతీర ప్రాంతంలో మత్స్యకార గ్రామాలను వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది.పొరుగు రాష్ట్రాల మత్స్యకారులు రాష్ట్రంలోకి వస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం. టిడిపి అధికారంలోకి వచ్చాక తీరప్రాంత గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.పొరుగు రాష్ట్రాల మత్స్యకారులు రాష్ట్రం పరిధిలోకి రాకుండా చర్యలు తీసుకుంటాం.ఫిషింగ్ హార్బర్ నుంచి పాత కడలూరు వరకు రోడ్డు నిర్మాణం చేపడతాం.

# మార్పు కోసం యువగళం





రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు కావలి అసెంబ్లీ నియోజకవర్గం జనం పోటెత్తారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం శనివారానికి 150వరోజుకు చేరుకుంది. అల్లూరులో భారీఎత్తున ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి తరలివచ్చి యువనేతకు అపూర్వస్వాగతం పలికారు. విచిత్రవేషధారణలు, డప్పుశబ్దాలు, బాణాసంచా మోతలతో అల్లూరు పట్టణం దద్దరిల్లింది. అల్లూరులో శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో యువనేత లోకేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించగా, స్థానిక ప్రజలు రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం చేశారు. మహిళలు, యువత, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.


































చైతన్యరథం



# మరో అవినీతి అనకొండగా మారిన మంత్రి అప్పలరాజు

- తాజా 'చీదర' వ్యవహారాలు
- రూ. 40 కోట్ల లాడ్జి రూ.12 కోట్లకే కొట్టేసిన వైనం
- పలాసలో 200కు పైగా కబ్జాలు
- కేపీ రోడ్డు విస్తరణ పనుల్లో భారీ వసూళ్లు
- గిరిజన భూములపై కన్నేసిన చీదరతనం

సాధారణ సైజులో ఉండే పాము కప్పల్ని, ఎలుకల్ని మింగుతుంది. గొర్రెల్ని, బర్రెల్ని కూడా మింగే జాతి పాముల్ని అనకొండలు అంటారు. జగన్ రెడ్డి పాలనలో ఈ అనకొండల సంఖ్య నానాటికి అతి వేగంగా పెరుగుతోంది. ఆవు చేలో మేస్తే.. దూడ గట్టున మేస్తుందా? బాసే అనకొండ అయితే భజనగణం తక్కువ తింటారా? అందునా.. అధికార చరమాంకంలో ఉన్నామని స్పష్టమైనప్పుడు ఈ అనకొండల ఆకలికి హద్దులే ఉండవు.

ఈ విధంగా తయారవుతున్న అనకొండల జాబితాలో మంత్రి అప్పలరాజు ఒకరు. రోజులు దగ్గర పడేకొద్దీ మరీ చీదరగా వ్యవహరిస్తూ తన దోపిడీ సామ్రాజ్యాన్ని దినదిన ప్రవర్ధమానం చేసుకుంటున్నారీ పశుసంవర్ధకశాఖా మంత్రి. క్షేత్రస్థాయి నుండి అందిన సమాచారం మేరకు ఆయన తాజా చీదర వ్యవహారాలను గమనిద్దాం.

## వసూళ్లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు

బాధిత ప్రజల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన పోలీసులు పలాసలో ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని అమలుచేస్తూ న్యాయం కోసం పోలీసుస్టేషన్ మెట్లెక్కే వారితో బేరసారాలకు దిగుతున్నారు. పలాసలో కేసుకో రేటు నిర్ణయించి పోలీసు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. భూ వివాదాలు, కుటుంబ తగాదాల సెటిల్మెంట్ల నుంచి ఇసుక అక్రమ రవాణా వరకూ అన్ని అక్రమ వసూళ్లకు పోలీస్ స్టేషన్లు కేంద్రాలుగా మారాయి. ల్యాండ్ సెటిల్మెంట్లు, కాంట్రాక్టర్ల గొడవలు వంటివి ఏమొచ్చినా పోలీసు అధికారులు మంత్రికి ముందుగా తెలియపర్చి సెటిల్మెంట్ చేసి, నీకిది నాకది అనే పాలసీని అమలుచేస్తున్నారు.

తనపై ఎంతో ఆశలు పెట్టుకొని పలాస ప్రజలు అప్పలరాజును అసెంబ్లీకి పంపిస్తే.. మంత్రి పదవి కూడా పొంది అప్పణంగా అందినకాడికి అనునిత్యం దోచుకునే పనిలో మునిగిపోయారు ఈ పెద్దమనిషి. పశువుల దాణా, ఆరోగ్యం, రక్షణ వ్యవహారాలను గాలికొదలి తన భక్షణకే ప్రాధాన్యతనిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. తాజా సమాచారం ప్రకారం పలాసలోనే దాదాపు 200 కబ్జాలు మంత్రిగారి కనుసన్నల్లో జరిగాయి. ఇలా ఆక్రమించుకున్న భూములు ప్రభుత్వ భూములని రెవెన్యూ అధికారులు బోర్డులు పెట్టినా మంత్రి వెనక్కి తగ్గక పోవడంతో, వారు కోర్టుకు కూడా వెళ్లారంటే పరి స్థితి అర్థం చేసుకోవచ్చు. పలాసలో కేపీరోడ్డు విస్త రణ పేరుతో వ్యాపారుల నుంచి భారీగా వసూళ్లు జరిగి రెండేళ్లయినా నేటికీరోడ్డు విస్తరణ జరగలేదు.

మంత్రి అప్పలరాజు సోదరుడు సీదిరి త్రినాధ్ ప్రైవేట్ పంచాయతీలు చేయడంలో ఘనాపాఠి. న్యాయంకోసం తమవద్దకు వచ్చేవారిని పోలీసులే స్వయంగా త్రినాధ్ వద్దకువెళ్లమని చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాశీబుగ్గ రోడ్డులోని రాజా లాడ్జి విలువ మార్కెట్ ధర రూ.40 కోట్లు ఉంటే.. యాజమాన్యులైన వైశ్య కుటుంబాన్ని బెదిరించి రూ.12 కోట్లకే కొట్టేశారు. మందస ప్రాం తంలోని గిరిజన భూముల్ని కాజేసే పనిలో మంత్రి అప్పలరాజు, అతని బృందం నిమగ్నమైంది. ప్రశ్నించేవారిని బెదిరించడం, అదిరించడం, ప్రలోభ పెట్టడం మంత్రికి, అతని అనుయాయులకు నిత్యకృత్యమైంది.

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు పైగా తన సొంత నియోజక వర్గం పలాసకు గానీ, ఉత్తరాంధ్రకు గానీ వీసమెత్తు మంచి చేయకుండా అడ్డగోలుగా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు మంత్రి అప్పల రాజు. ఈయన బాగోతాలు తెలిసిన వారి అంచనా మేరకు అధికారం లోకి వచ్చి న నాలుగేళ్ల పైచిలుకు కాలంలో మంత్రిగారు కూడ బెట్టు కున్నది రూ.600 కోట్లకు పైనే. ఈ దోపిడీ.. కపట పాలకుల మూడు ముక్కలాట వెనుక దాగిన ఎజెండాను చైతన్యరథం వెల్లడిస్తోంది.

## గ్రానైట్ వసూళ్లలో దువ్వాడతో విభేదాలు

గ్రానైట్ వ్యాపారస్తుల నుంచి వసూళ్లలో వాటాల విషయంలో మంత్రి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి. పలాసలో నీకేంపని, నువ్వెందుకు వసూళు చేస్తున్నా వంటూ అప్పలరాజు కొంతకాలం క్రితం దువ్వాడతో గొడవకు దిగారు.

## మాయమౌతున్న కొండలు, గుట్టలు

పలాస నియోజకవర్గం ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కొండలతో టూరిజానికి ప్రసిద్ధి. మందస మండలంలో అత్యంత ఎత్తైన మహేంద్రగిరి పర్వతాలు నియోజకవర్గానికి ప్రకృతి ఇచ్చిన వరం. మంత్రి అప్పలరాజు ఎమ్మెల్యే అయిన నాటి నుంచి నియోజకవర్గంలో ఉన్న కొండలు, గుట్టలు మాయమైపోయి స్వరూపమే మారిపోయింది. మందస మండలం నల్లబొడ్డూరు కొండ సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. అక్రమ మైనింగ్‌కు తెరలేపి 6 నెలల్లో కొండ మొత్తాన్ని కరిగించేసి అ భూమిలోనే ఇళ్లపట్టాలు వేసి రూ.50 కోట్ల మేర వెనకేసుకున్న పనిమంతుడు అప్పలరాజు. ఈ బాగోతంపై ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా మంత్రిని ఎవరు అడ్డుకుంటారు?

అడవులు, కొండ ప్రాంతాల్లో ఉన్న భారీ వృక్షాలను అక్రమంగా నరికివేసి కోట్లు పోగేసుకున్నారు. ఒక్క పలాసలోనే గాక జిల్లాలో అడవులు, కొండల సమీపంలో భారీఎత్తున చెట్లను నరికేస్తూ కలపను తరలిస్తున్నారు. అటవీ అధికారులను లోబర్చుకొని జులుమూరు, మందస, పలాసలో తమ బినామీలతో ప్రత్యేకంగా టింబర్ డిపోలు ఏర్పాటుచేసి రేయింబవళ్లుపెద్ద ఎత్తున అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. 20ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సూదికొండను దొంగ పత్రాలు సృష్టించి అక్రమంగా తవ్వేసి రూ.10కోట్ల మేరవెనకేసుకున్నారు. టీడీపీ హయాంలో పర్యాటక కేంద్రంగా వెలుగొందిన నెమలి కొండను అక్రమ తవ్వకాలకు అడ్డాగా మార్చారు. వజ్రపుకొత్తూరు మండలంలోని తాడివాడకొండలో 25శాతం మేర అప్పలరాజు మింగేశారు. రాత్రికి రాత్రే అక్రమ మైనింగ్ చేస్తూ వందల లారీల గ్రావెల్ ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

## అంగన్ వాడీ పోస్టుల అమ్మకం

అంతంతమాత్రపు జీతాలతో గ్రామాల్లో సేవలందించే అంగన్వాడీ సూపర్వైజర్ పోస్టులను కూడా మంత్రి అప్పలరాజు అమ్మకానికి పెట్టారు. ఆముదాలవలస ఎమ్మెల్యేతో రహస్య భేటీలు నిర్వహించి ఒక్కో పోస్టుకు రూ.10 లక్షల చొప్పున బేరం కుదుర్చుకున్నారు. అయితే ఈ పోస్టుల రిక్రూట్మెంట్‌పై ఇటీవల కోర్టు స్టే విధించడంతో కథ అడ్డం తిరిగింది. కోవిడ్ విపత్తును అవకాశంగా మల్చు కొని దాదాపు రూ.40 కోట్లరూపా యల మేర అక్రమార్జనకు పాల్పడ్డారు.

ఈవిధంగా కొండల్ని, గుట్టల్ని, సామాన్యుల పొలాలు, స్థలాల్ని అనకొండలా మింగేస్తున్న మంత్రి అప్పలరాజు చీదర వ్యవహారాల్ని పలాస ప్రజలతోపాటు ఉత్తరకోస్తా ప్రాంత ప్రజలు గమనించి ఆయన దోపిడికి త్వరలో అడ్డుకట్ట వేస్తారని ఆశిద్దాం.

## ఇళ్లపట్టాల్లో భారీగా అవినీతి

జగనన్న కాలనీలు కూడా అప్పలరాజుకి అక్రమార్జన సాధనాలుగా మారాయి. మందస మండలంలో ప్రతి ఇళ్ల పట్టాకు రూ.10 వేల నుంచి రూ.30 వేలవరకు లబ్ధిదారుల నుంచి గుంజుకున్నట్లు భోగట్టా. వజ్రపుకొత్తూరు, పలాస, కాశీబుగ్గ మునిసిపాల్టీ లోనూ అక్రమాలు బయటపడ్డాయి. మంత్రి అప్పలరాజు అండతో అధికార పార్టీకి చెందిన చోటా, మోటా నేతలు లబ్ధిదారుల నుంచి ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. శానిటైజేషన్ కాంట్రాక్టర్ల నుంచి వాటర్ ట్యాంక్ల కాంట్రాక్టర్ల వరకు అందరి దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఆ డబ్బుతో విశాఖలో భారీ వెంచర్ వేశారు.

## మందుల ముసుగులో దోపిడీ

మంత్రి అప్పలరాజు హెర్గ్ ఫార్మాస్యూటికల్స్ పేరుతో ఒక మందుల కంపెనీని విశాఖలో ఏర్పాటు చేసి... ఈ కంపెనీ ద్వారా యావత్ ఉత్తరాంధ్రలోని ఆసుపత్రులకు నాసిరకం మందులను బలవంతంగా అంటగడుతూ కోట్లు గడిస్తున్నారు. తమ కంపెనీలో తయారుచేసిన మందులే రాయాలంటూ ఆసుపత్రులపై పెద్దఎత్తున ఒత్తిడి తెచ్చి నాసిరకం మందులమ్మి తన జేబులు నింపుకుంటున్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ నెలకు రూ.25 కోట్ల రూపాయల టర్నోవర్ జరుపుతోంది. తన నియోజక వర్గంలో నలుగురు ఏజంట్లను పెట్టుకొని పెద్దఎత్తున దందాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అల్లు వెంకటరమణ, పొద వలస మన్మథరావు, పుట్నాల వెంకటరమణ, హన్మంతు బుజ్జి అనే నలుగురు మంత్రి గారి ఏజెంట్లు. పలాసలో జరిగే ప్రతి దందాలోనూ ఈ నలుగురే సూత్రధారులు, పాత్రధారులుగా కన్పిస్తారు.

చైతన్యరథం

### నాలుగేళ్లలో రూ 1,70,769 కోట్లు ఇస్తే

# రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి?

- రైతులు అప్పుల్లో ఎందుకు కూరుకుపోయారు?
- 4 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గడం మీ వైఫల్యం కాదా?
- ధాన్యం, వేరుశనగ ఉత్పాదకత తగ్గడం మీ వైఫల్యం కాదా?
- వ్యవసాయ వృద్ధి సగానికి దిగజార్చారు
- ఆక్వా కల్చర్ వృద్ధి 3వ వంతు పతనం
- ఆంధ్రప్రదేశ్‌లో అబద్ధాల పోటీ నడుస్తోంది..
- సీఎం జగన్, మంత్రులు, అధికారుల మధ్య పోటీ
- దేశంలోనే విఫల ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి
- ధ్వజమెత్తిన యనమల రామకృష్ణుడు



అమరావతి: తండ్రి జయంతిని రైతు దినోత్సవం పేరుతో జరిపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అకృత్యమైతే, ఆ ముసుగులో సొంత పత్రికకు రెండు పేజీల ప్రకటనలు ఇవ్వడం మరో అరాచకమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత, యనమల రామకృష్ణుడు విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆడే అబద్ధాలకు అంతేలేదని శనివారం ఒక ప్రకటనలో యనమల ధ్వజమెత్తారు. దానితో సరిపెట్టుకోకుండా, అటు మంత్రులతో, చివరికి ఉన్నతాధికారులతోనూ అబద్ధా లే చెప్పించడం గర్హనీయం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అబద్దాల రేసు నడుస్తోంది. ఈ రేసులో సీఎం జగన్, మంత్రులు, అధికారుల మధ్య పోటీ నడుస్తోందని ఎద్దేవా చేశారు. రైతు దినోత్సవం జరిపే అర్హత జగన్‌కు లేదు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంత కష్టాల్లో రైతాగం ఉంది. పండిన పంటకు ధరలేదు, అమ్మితే ఖాతాల్లో డబ్బులు పడవు. సకాలంలో మార్కెట్ జోక్యం లేదు. ఇన్ పుట్ సబ్సిడీలేదు, విపత్తు సాయం లేదు, పంట బీమా రాదు, డ్రిప్ సబ్సిడీ ఎగ్గొట్టారు. ప్రభుత్వ పరంగా రైతులను ఆదుకుంది శూన్యం.. గత నాలుగేళ్లలో రైతాంగం అప్పుల్లో కూరుకు పోయింది. దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానం...ఒక్కో రైతు నెత్తిన రూ.2.75 లక్షల అప్పుమోపారు. అలాంటిది రైతులకేదో ఈ 4ఏళ్లలో పగలదీశామని పత్రికల్లో ప్రకటనలా? మీసొత మీడియాలో యాడ్స్‌కు వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగమా? సిగ్గుచేటని యనమల మండిపడ్డారు.

## రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి?

4ఏళ్లలో రూ.1,70,769 కోట్లు అందిస్తే రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి.. అప్పుల్లో ఆంధ్ర ప్రదేశ్ రైతులెందుకు కూరుకు పోయారు.. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో అసత్యాలే.. అధికారులతో చెప్పించేది అసత్యాలే. అది ఫ్యాక్ట్స్ చెక్ కాదు, అబద్దాల కలబోత.. రైతులకింత ఊడబొడిస్తే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎందుకింత పతనమైంది..? పంటల ఉత్పాదకత ఎందుకింత దిగజారింది..? 2017-18లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 167లక్షల టన్నులుంటే, 2022-23నాటికి 163.32లక్షల టన్నులకు పడిపోయింది.. 4ఏళ్ల తర్వాత కూడా 4లక్షల టన్నులు తగ్గిందంటే నీ వైఫల్యం కాదా..? ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధిరేటు మైనస్ 2.53%కు పడిపోయింది.. ఏపీ సేద్యాన్ని తిరోగమనంలోకి నెట్టిన పాపం వైసిపిదే.. వాస్తవాలిలా ఉంటే, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగాయని ఎలా చెబుతారు..?

అటు జనాభా పెరిగిపోతోంది, ఇటు ఆకలితో అల్లాడుతున్నారు..ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగితే ఈదుస్థితి ఉంటుందా..అని యనమల ప్రశ్నించారు.

## ఉత్పాదకత తగ్గడమేనా జగన్ ఘనత

ధాన్యం ఉత్పాదకత టిడిపి 4ఏళ్లలో సగటున హెక్టారుకు 4,904 కిలోలుంటే, వైసిపి ఈ 4ఏళ్ల సగటు 4,588 కిలోలు మాత్రమే. 316 కిలోల ఉత్పాదకత తగ్గడమేనా జగన్ ఘనత అని యనమల నిలదీశారు. వేరుశనగ ఉత్పాదకత హెక్టారుకు సగటున 187కిలోలు తగ్గింది.. మరి జగన్ భుజా లెలా చరుచుకుంటారు..? ధాన్యం, వేరుశనగే కాదు మిగిలిన ఆహారధాన్యాల పురోగతీ ఇంతే.. కేంద్రం అమలుచేసే రైతాంగ పథకాల అమల్లోనూ ఘోరంగా విఫలం అయ్యారు. ఆర్బీకే, రైతుభరోసా అన్నీ వైఫల్యాలే.. ఇంత విఫల ముఖ్యమంత్రిని ఏపీ చరిత్రలో చూడలేదు. ఫెయిల్యూర్ సీఎంగా దేశంలోనే 17వ స్థానానికి జగన్ పతనం అయ్యారు. ఇటీవల సర్వేలే దాన్ని వెల్లడించాయి. వ్యవసాయం, అనుబంధ రంగాలన్నింటినీ అధోగతి పాల్జేశారు..నాలుగేళ్ల వృద్ధిరేట్లే అందుకు సాక్ష్యాలు. (స్థిరధరల ప్రకారం) వ్యవసాయంలో వృద్ధి టిడిపి 4ఏళ్లలో 11.2% ఉంటే, వైసిపి హయాంలో 6.01%కు దిగజార్చారు. దాదాపు సగానికి వృద్ధిరేటును పతనం చేశారు. పశుసంవర్ధకంలో టిడిపి హయాంలో వృద్ధి 13% ఉంటే గత 4ఏళ్లలో 5.9%కు పతనం చేశారు. లైవ్ స్టాక్ గ్రోత్ రేటు 7.1% దిగజార్చారు. ఉద్యానరంగంలో టిడిపి హయాంలో వృద్ధి 12.9% ఉంటే, జగన్ సీఎం అయ్యాక 4ఏళ్లలో 6.1%కు పతనం చేశారు.. అంటే హార్టీకల్చర్ లో వృద్ధి మైనస్ 6.8%.. టిడిపి ప్రభుత్వంలో ఆక్వా కల్చర్ వృద్ధి 28.9% ఉంటే, వైసిపి నాలుగేళ్లలో 9.2%కు దిగజార్చారు. ఆక్వాలో గ్రోత్ ను మైనస్ 19.7%కు పతనం చేశారు. మూడోవంతుకు దిగజార్చిన క్రెడిట్ సిఎం జగన్‌దే..( ఇవన్నీ ప్రభుత్వ నివేదికల ప్రకారమే).. హెూల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ కూడా 10%నుంచి 4%కు పతనమైంది. అందుకే రైతులకు గిట్టుబాటు ధరలు అందని దుస్థితి నెలకొంది..

రూ 4వేల కోట్ల స్థిరీకరణ నిధి, రూ 4వేల కోట్ల విపత్తు సహాయ నిధి ఎగ్గొట్టారు.. వాస్తవాలిలాగే ఉంటే రైతులకేదో ఊడపొడిచామని చెప్పడం జగన్ నయవంచన,నమ్మకద్రోహం..మీ మంత్రులతో తప్పుడు మాటలు చెప్పిస్తున్నారు. అది చాలదన్నట్లు చివరికి అధికారులతోనూ అసత్యాలుఆడిస్తున్నారు. ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకోటి ఉంటుందా..? మీరు దిగజారడమే కాదు, రాష్ట్రాన్ని దిగజార్చారు, రైతులు, పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికే ప్రజల్లో మీపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది. గడపగడపకూ మీకెదురయ్యే శృంగభంగాలే అందుకు సాక్ష్యం..

ఎన్నికలు ఎంత త్వరగా వస్తాయా, ఎప్పుడెప్పుడీ శని వదుల్చుకుందామా అని జనం ఎదురెదురు చూస్తున్నారని యనమల స్పష్టం చేశారు.

# గృహిణిలతో నేరుగా మాట్లాడిన చంద్రబాబు

### ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ

పెనమలూరు (చైతన్యరథం): మహానాడు వేదికగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నియోజకవర్గ టీడీపీ నేత బోడే ప్రసాద్ తో కలిసి టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ చేపట్టారు. శనివారం పెనమలూరు మండలం, గోసాల గ్రామం పర్యటనలో భాగంగా అధినేత చంద్రబాబునాయుడుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక మహిళలచే ఆమె మాట్లాడించారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ విడుదల చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా అధినేత చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. మహాశక్తి పేరుతో టీడీపీ అందించబోయే పథకాలు తమకు ఎంతో లబ్ధి చేకూర్చుతాయని, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# గోరంత పథకాలకు కొండంత ప్రచారమా?

జగన్ ఒక జగత్ కిలాడి,నిత్యం అవాస్తవ ప్రకటనలతో జగన్మాయ చేస్తున్నారు. జగన్ మోసాలను,టక్కు టమారా విద్యలను ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాల్సి వుంది. మోసం వలలు విసరడమే జగన్ దిన చర్యగా మారింది. ప్రజాస్వామ్యంలో ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడం,రాష్ట్రాభివృద్ధికోసం తప్ప, తన రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చడానికి మాత్రం కాదు.తన రాజకీయ ప్రయోజనాలకోసం ,ప్రజలను మభ్యపెట్టడానికి టెలివిజన్,పత్రికల ద్వారా ప్రకటనోద్యమం చేపట్టి ప్రజాధనాన్ని హారతి కర్పూరంలా ఖర్చు పెట్టడం బాధ్యతా రాహిత్యం. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించి, రాజ్యాంగాన్ని, దానిపై చేసిన ప్రమాణాన్ని కాలరాసి సొంత పత్రికకు అడ్డగోలుగా ప్రకటనలు ఇస్తూ నాలుగేళ్లలో దాదాపు రూ 500 కోట్లు దోచిపెట్టినట్లు సమాచారం. గోరంత పథకాలకు కొండంత ప్రచారం చేస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుకి దక్కేది పిసరంత కానీ ప్రచారం కొండంత. ప్రతినెలా ఇచ్చే వైఎస్సార్ పెన్షన్ కానుకకు ప్రతినెల పత్రికా ప్రకటనలు ఇస్తూ ప్రతి నెలా రూ 20 కోట్లు చొప్పున ఏడాది కి రూ 240 కోట్లు ప్రజాధనం వృధా చేస్తున్నారు.విద్యాదీవెన పథకాన్ని నాలుగు విడతలుగా అమలు చేస్తున్నారు. ఒక్కో విడతకు రూ 20 కోట్ల తో పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. నాలుగు విడతలకు గాను దాదాపు రూ 100 కోట్లు ఖర్చు చేసారు .ఇలా ప్రతి పథకానికి పదే,పదే ప్రకటనలు ఇస్తూ వందల కోట్లు సొంత మీడియాకు దోచిపెడుతున్నారు. తమకు భజన చెయ్యని నచ్చని పత్రికల పై పక్ష పాతం చూపిస్తున్నారు. ప్రజలకోసం మీడియా కాకుండా,తన మేలు కోసం మీడియా నడుపుతున్నారు. ఇష్టాను సారం ప్రకటనల పేరుతో ప్రజాధనం దోపిడి చెయ్యడానికి ఈ రాష్ట్రం జగన్ రెడ్డి జాగీరు కాదు ?నిజంగా మీరు చెబుతున్నట్లు మీ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరుతున్నట్లు అయితే ఈ విధంగా పేజీలకు, పేజీలు ప్రకటనలు ఇవ్వాల్సిన అవసరం ఏముంది? పథకాలకు తండ్రి, కొడుకుల పేర్లు పెట్టుకొని సొంత జేబులో నుండి ఖర్చు పెట్టినట్లు దాన కర్ణులుగా ఊదరగొడుతున్నారు. ఈ విధంగా ప్రకటనలకు తగలేస్తున్న సొమ్ము అధికార పార్టీ నాయకుల జేబు సొత్తు కాదు. అప్పులు తెచ్చి ఇష్టాను సారం ప్రకటనలు ఇచ్చి సొంత మీడియాకు మేలు చేస్తారా? భయంకరమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రంలో ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చెయ్యడం సమర్థ నీయమా? వాస్తవ స్థితి గతులతో సంభంధం లేకుండా అసత్య ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. కొత్త పథకాలు ప్రారంభించినా,ఏదైనా విజయం సాధించిస్తే ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వడంలో అర్థం వుంది.దానిని ఎవరు తప్పు పట్టరు. ఒక పక్కన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా సకాలంలో చెల్లించలేని పరిస్థితి లో వుండి వేలకోట్ల అప్పులు చేస్తూ,ప్రజల పై విపరీత మైన పన్నుల భారం మోపుతూ, మరో పక్కన ఉన్న పథకాల కోతలు పెడుతూ, పాత పథకాలకే కొత్త రంగులద్ది,పేర్లు మార్చి పదే,పదే ప్రకటనలిస్తూ ప్రజాధనం దారి మళ్లించడం ఎంత వరకు సమర్ధనీయం? ఒక పత్రికకే ప్రకటన ఇస్తే విమర్శలు వస్తాయని మరి కొన్ని పత్రికలకు కూడా కొన్ని ప్రకటనలు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం వైకాపా ప్రభుత్వం కొత్తగా కనిపెట్టినట్లు,గతంలో ఇంకెవ్వరూ ఇవ్వనట్లు, అమలు చెయ్యనట్లు వైసిపి ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్నట్లు ప్రజలను మాయ చెయ్యడానికి, దాని ద్వారా సొంతమీడియాకు లబ్ది చేకూర్చడానికి ఇదొక పన్నాగం పన్నారు. ఇప్పటికే అప్పు తెనిదే ప్రభుత్వం అడుగు తీసి అడుగు వెయ్యలేని దుస్థితి. ఇంత ఆర్థిక ఇబ్బందులు ఎదొర్కొంటున్న రాష్ట్రంలో ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చేయ్యడం సమర్ధ నీయమా ? అప్పులు దూసి తెచ్చి అప్పులతో ప్రకటనలు ఇచ్చి సొంత పత్రికకు మేలు చెయ్యడం ఏమిటి?బూటకపు ప్రకటనలతో బురిడీ కొట్టించాలని చూస్తున్న దగా ప్రకటనలు ప్రజలు కూడా గుర్తించాలి. జగన్ పాలన రాష్ట్రాన్ని ఎంతగా భ్రష్టు పట్టించింది ప్రతి ఒక్కరి కళ్ళకు కడుతున్నా ఏవో అద్భుతాలు చేసినట్లు ఇస్తున్న అబద్దాల ప్రకటనలు హాతహాసులను చేస్తున్నాయి. లేనిది వున్నట్లు,చెయ్యనిది చేసినట్లు, ఇవ్వనిది ఇచ్చినట్లు పత్రికా ప్రకటనల ద్వారా కనికట్టు ప్రచారం చేపట్టి ప్రజా ధనాన్ని సొంత పత్రికకు దోచిపెట్టడం పెట్టడం భాధ్యాతా రాహిత్యం .అబద్దాల ప్రకటనలతో ప్రజలను మాయ చెయ్యడానికి జగన్ ప్రభుత్వం ప్రకటనోద్యమం చేపట్టింది. ప్రజాస్వామ్యంలో ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడం కోసం తప్ప,జగన్ తన రాజకీయ,ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి మాత్రం కాదు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని నీకిది-నాకది పద్దతిలో రూపాయి పెట్టుబడి లేకుండా,ఎక్కడా ఋణం తీసుకోకుండా రూ 1250 కోట్లతో మీడియా సామ్రాజ్యం ఏర్పాటు చేసుకొని అటు రాజకీయ ప్రయోజనం,ఇటు ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు జగన్ రెడ్డి . జనం కోసం మీడియా కాకుండా,జగన్ కోసం మీడియా ఏర్పాటు చేసుకొన్నారు. సొంత మీడియాకి ఆర్థిక లబ్ది చేకూర్చాలన్న స్వార్థంతో ఇతర మీడియా సంస్థలను నిర్వీర్యం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ప్రకటనలను తన సొంత మీడియాకు ఇచ్చి ఆర్థిక లాభాలు పొందుతున్నారు. సొంత పత్రికకు లబ్ది చేకూర్చేందుకు ప్రకటనల పన్నాగం పన్నింది జగన్ ప్రభుత్వం. ప్రతి పథకాన్ని రెండు భాగాలు చెయ్యడం, దానికి బటన్ నొక్కి నిధులు విడుదల చేసే కార్యక్రమం పెట్టుకోవడం,దానికి పత్రికా ప్రకటనలు ఇవ్వడం, బటన్ నొక్కిన ప్రతిసారీ సాక్షికి లక్షల రూపాయలు దోచిపెట్టడమే కొత్త పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఉదాహరణకు,జగనన్న విద్యా దీవెన కింద మూడు నెలలకోసారి నిధులు విడుదల చెయ్యడం,బటన్ నొక్కిన ప్రతిసారీ లబ్ధిదారుల ఖాతా తో ప్రకటన ద్వారా సాక్షి పేపర్ కి లబ్ది చేకూరుతుంది. రైతు భరోసా పథకం కూడా మూడు విడతలు విడుదల చేస్తారు. ఆ పథకానికి అంతే మూడు సార్లు ప్రకటనలు ఇస్తూ సాక్షి ఖజానా నింపుతున్నారు. ఒక పక్కన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా సకాలంలో చెల్లించలేని పరిస్థితి లో వుండి వేలకోట్ల అప్పులు చేస్తూ,ప్రజల పై విపరీత మైన పన్నుల భారం మోపుతూ, మరో పక్కన ఉన్న పథకాల కోతలు పెడుతూ , పాత పథకాలకే కొత్త రంగు లద్ది,పేర్లు మార్చి పదే,పదే ప్రకటనలిస్తూ ప్రజాధనం దారి మళ్లించడం ఎంత వరకు సమర్ధనీయం? ప్రకటనల ద్వారా సొంత మీడియాకు లబ్ది చేకూర్చేందుకు మాత్రం ఆర్థిక ఇబ్బందులు వుండవు. నిధులు లేవని అడ్డగోలు నిబంధనలతో అనేక పథకాలకు కోతలుపెట్టి లబ్దిదారుల సంఖ్యను తగ్గించి ఖర్చు తగ్గించుకొంటారు.పలు పథకాలను పూర్తిగా ఎత్తివేస్తారు. నిధులు లేక ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేకపోయినా కానీ సొంత పేపర్ సాక్షికి మాత్రం సంతర్పణ చేస్తున్నారు.రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు, సప్లయర్లకు రూ.లక్ష కోట్లకుపైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కానీ వైసీపీ కార్యకర్తలు,నాయకులు చేసిన పనులకు బిల్లులూ చెల్లించడంలేదు. కానీ.సాక్షికి పేపర్‌కి మాత్రం ఒక్క రూపాయి పెండింగ్ బిల్లు ఉండదు. లక్షల విలువైన ప్రకటనలు ఇస్తారు ఆ వెంటనే బిల్లులు అలస్యం కాకుండా అగమేగాల మీద ముఖ్యమంత్రి సొంత మీడియాకు చెల్లిస్తున్నారు. ఇదే కాకుండా వాలంటీర్లకు సేవారత్న, సేవా వజ్ర అంటూ అవార్డుల పేరుతో రూ.485.44 కోట్లు దోచిపెట్టారు. ఇప్పుడు సాక్షి పత్రికను కొనుగోలు కోసం ఒక్కో వాలంటీర్ కు నెలకు రూ.200 చొప్పున చెల్లిస్తున్నారు.రాష్ట్రంలో దాదాపు 2,66 లక్షల మంది గ్రామ,వార్డు వాలంటీర్లు వున్నారు. వీరికి ప్రతినెలా రూ.200 చొప్పున మొత్తం రూ.5,50 కోట్లు ఖర్చు చేస్తున్నారు.ప్రభుత్వ డబ్బును వాలంటీర్లకు ఇచ్చి వారితో సొంత పత్రిక సాక్షి కొనుగోలు చేసేలా చేసి తిరిగి ఆ డబ్బు సాక్షి కి చేరేలా ప్లాన్ చేశారు. పథకాలలో వున్న పస,నిజం ఏమిటో ప్రజలకు అర్థం కావడంతో ప్రజలను మరింత మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ప్రకటనల హోరు మరింత పెంచింది. ఏది ఏమైనా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రకటనల రూపంలో సొంత సాక్షి పత్రికకు అదాయం సమకూర్చి పెట్టడం సమర్ధనీయం కాదు. ప్రజలు జగన్‌కి అధికారం ఇచ్చింది ప్రజాప్రయోజనాలు నెరవేర్చడానికే తప్ప, ప్రజాధనంతో రాజకీయ ప్రయోజనాలు, ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చు కోవడానికి మాత్రం ప్రజలు అధికారం ఇవ్వలేదని సియం జగన్మోహన్ రెడ్డి గుర్తించాలి.

## యువగళం పాదయాత్ర 150 రోజులు పూర్తిచేసుకోవడం హర్షనీయం

### విజయవాడలో కేక్ కట్ లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

విజయవాడ (చైతన్యరథం) : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని, మరికొద్ది రోజుల్లో 2000 కి.మీల మేర పాదయాత్ర పూర్తి చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అదేశాల మేరకు యువగళం 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా



ప్రత్యేకంగా కేకు కట్ శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేష్ పాదయాత్ర చేపట్టబోయే సమయంలో వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారని కానీ పట్టువదలని విక్రమార్కుడిలా 150 రోజులుగా 2000 కి.మీ మేర పాదయాత్ర చేయడం మాములు విషయం కాదన్నారు. యువగళం పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. రాష్ట్రమంతా లోకేష్ పాద యాత్ర కోసం ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం గెలువు ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని లుక్కా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి సింగం వెంకన్న, కార్యదర్శి బెజవాడ తిరుపతి గౌడ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ. మరియు మహిళా నాయకురాలు గౌసియా, పలగాని శివ, మారక శ్రీనివాస్ యాదవ్, కట్టా వేణుగోపాల గౌడ్, రంగనాధ గౌడ్, గురుమూర్తి, దాసరి దుర్గారావు (పెప్సీ) తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చేష్టలతో వైఎస్ ఆత్మ క్షోభిస్తోంది

**- రైతులు క్రాప్ హాలిడే ఇస్తామంటున్నారంటే పరిస్థితి ఎంత దారుణమో**
**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**



అమరావతి (చైతన్యరథం): ఈరోజు రైతు దినోత్సవం పెట్టే అర్హత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఎవరు ఇచ్చారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య వర్ల రామయ్య ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... జగన్ ఈ రోజు వైయస్సార్ "అత్మ క్షోభ" దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. జగన్ రెడ్డి చేసే పనులకు, పెట్టే పేర్లకు సంబంధం ఉండదు. మీ తండ్రికి కొరకరాని కొయ్యలాంటి కొడుకుగా మీరున్నారని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. జగన్ విద్యాభ్యాసం కూడా ఆయన తల్లిదండ్రులకు అసంతృప్తి కరంగానే ఉండేది. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్‌ను బెంగళూరులోనే ఉండు.. హైదరాబాదుకు రావద్దు అన్నది నిజం కాదా? ఆనాడు కడప ఎంపీ టికెట్ కోసం మీరు గొడవపడి మీ బాబాయ్ వివేకానంద రెడ్డిని చెంప మీద కొట్టింది నిజం కాదా? మీ తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి పదవి కోసం ఎమ్మెల్యేల సంతకాల సేకరణ చేసిన వ్యక్తి మీరు కాదా? మీ తల్లి విజయమ్మను గౌరవ అధ్యక్షురాలుగా పదవి నుండి అగౌరవంగా తప్పించింది నిజం కాదా? మీ చెల్లి షర్మిల మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి నేను జగనన్న వదిలిన బాణానంటూ రాష్ట్రమంతా తిరిగిన అమె ఇప్పుడు ఎక్కడ ఉంది? తండ్రీ జయంతికి అన్నా, చెల్లి కలిసి నివాళులు అర్పించలేని దుస్థితిలో ఉన్నందుకు మీ నాన్న ఆత్మ క్షోభిస్తుంది కదా అని వర్ల అన్నారు. దివంగతులైన మీ నాన్న గారు నా కొడుకు జగన్.. నా కూతురు షర్మిలను దూరం పెట్టాడు, నా తమ్ముడు వివేకా దారుణ హత్యకు గురయ్యాడు, నా భార్యను అవమానించాడు. నా మరదలు సౌభాగ్య పుస్తెలు తెగి నా తమ్ముడు కూతురు డాక్టర్ సునీత రోడ్డున పడింది. అందుకే నా అత్మ క్షోభిస్తుందని మీ నాన్నగారు. అనుకుంటున్నారు కదా అన్నారు. మీ అవినీతిపై సీబీఐ పదకొండు కేసులు నమోదు చేసి , అరెస్ట్ చేసి మిమ్మల్ని 16 నెలలు చెంచల గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచింది నిజం కాదా? రాష్ట్రంలో రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయట్లేదు, రాష్ట్ర అభివృద్ధిని అంధకారంలోకి నెట్టేశారు. రైతులు క్రాప్ హాలిడే ఇస్తామంటున్నారంటే పరిస్థితి ఎంత దారుణమో? అందుకే ఈ రోజు వైయస్ ఆత్మక్షోభ దినంగా మీరు పాటించాలని కోరుకుంటున్నామని వర్ల అన్నారు.

## జగన్, షర్మిల ఎవరికి వారు గానే...

వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సోదరి, వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వేర్వేరుగా నివాళులర్పించారు. జులై 8న వైఎస్ జయంతి కావటంతో కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు జగన్, షర్మిల వేర్వేరు సమయాల్లో వచ్చారు. షర్మిల శుక్రవారం ఉదయం తల్లి విజయమ్మ, కొడుకు, కూతురు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ ఘాట్ వద్ద నివాళులర్పించి హైదరాబాద్ వెళ్లి పోయారు. జగన్ మధ్యాహ్నం గం.1.55 సమయానికి ఇడుపులపాయకు చేరుకొని నివాళులర్పించారు. ప్రతి సంవత్సరం వీరిద్దరు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు. ఈ సారి మాత్రం వేర్వేరు సమయాల్లో హాజంయ్యారు.

# వైసీపీ సోషల్ మీడియాతో దళితుల్ని అవమానిస్తూ, ఆనందిస్తున్నారు

**- జగన్ రెడ్డికి నిజంగా దళితులంటే గౌరవముంటే, ప్రభాకర్‌రెడ్డిని తక్షణమే తీసుకొచ్చి దళితుల ముందు నిలబెట్టాలి.**
**- వైసీపీ, ప్రభుత్వంలోని దళిత నేతల్లో నిజంగా ప్రవహించేది దళిత రక్తమే అయితే ముఖ్యమంత్రిని నిలదీయాలి.**
**- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, వారికి సమాధానం చెప్పలేక ఒక పథకం ప్రకారమే వారిపై దాడులు చేయిస్తూ, అక్రమ కేసులతో వేధిస్తున్నాడని, దళితులకు ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అవకాశాలు ఇవ్వకపోగా, టీడీపీ ప్రభుత్వం దళితుల కోసం అమలు చేసిన అనేక మంచి పథకాల్ని రద్దు చేశారని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. మంగళ గిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వంలో నిత్యం దళితులపై అఘాయిత్యాలు, దారుణాలు నిత్యకృత్యంగా మారాయన్నారు. దళితుల పై జరిగే అరాచకాలకు సమాధానం చెప్పలేక, వారికి ముఖం చూపించలేకనే ముఖ్యమంత్రి తన పార్టీ సైకో బ్యాచ్‌తో, పేటీఎం కుక్కలతో దళితుల్ని ఇష్టానుసారం తిట్టిస్తూ, వారిని మాటలతో హింసిస్తున్నారు. గతంలో మంత్రి రోజా తనపక్కన కూర్చునే వారిని ఉద్దేశించి, తామేమీ దళితులం కాము.. పక్కన కూర్చోవచ్చని వెటకారంగా మాట్లాడి దళితుల్ని కించపరిచింది. అదే విధంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామిని పక్కన నిలబెట్టి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవమానించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తనవద్ద డ్రైవర్‌గా పనిచేసే దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా చంపి, అతని శవాన్ని డోర్ డెలివరీ చేశాడు . ఇన్ని దారుణాలు జరిగినా ఏనాడూ ముఖ్యమంత్రి తనపార్టీ వారిని పల్లెత్తుమాట అనలేదు. దళితుల్ని వేధించి, హింసించి, చంపేసే వైసీపీ వారిని ముఖ్యమంత్రి రక్షిస్తున్నారు కాబట్టే ఎస్సీ, ఎస్టీలను దూషించే విషసంస్కృతిని విశ్వవ్యాప్తం చేశారని మాణిక్యాలరావు విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డికి సొంత చెత్త బ్యాచ్ ఒకటుంది. వారికి చట్టాలు, రాజ్యాంగంతో పనిలేదు. జగన్‌ను ఎవరైనా ఏమైనా అంటే ఆ బ్యాచ్ రెచ్చిపోతుంది. అమెరికాలో ఉన్న పంచ్ ప్రభాకర్ రెడ్డి, జగన్ చెత్త బ్యాచ్ లో ముందువరసలో ఉంటాడు. ఎంత కండకావరమెక్కి ఒళ్లు కొవ్వెక్కితే ప్రభాకర్ రెడ్డి దళితుల్ని తిడతాడు? ప్రభాకర్ రెడ్డి దళితుల్ని అన్న మాటలన్నీ వైసీపీ విధానాల్లో భాగమనే అనుకోవాలి. ప్రపంచ విజ్ఞాన దిక్సూచి అయిన బాబాసాహెబ్ అంబేద్కర్, గొప్ప సంస్క రణవాది బాబూ జగజ్జీవన్ రామ్, దామోదరం సంజీవయ్య, గుర్రం జాషువా లాంటి మహనీయులంతా దళితులేనని ప్రభాకర్ రెడ్డి విస్మరించడం బాధాకరమన్నారు. జగన్మోహన్ రెడ్డి దళితుల్ని అవమానించిన ప్రభాకర్ రెడ్డి విషయంలో ఏంచర్యలు తీసుకుంటాడో దళిత జాతికి సమాధానం చెప్పాలన్నారు. వైసీపీలో కీలకంగా వ్యవహరించేవారు దళితుల్ని అవమానిస్తుంటే, ఆ పార్టీలోని దళిత నేతలు ఎందుకు నోరెత్తరు? మంత్రులు ఎందుకు స్పందించరు? జగన్‌ను ఏదైనా అనగానే ఊగిపోతూ చంద్రబాబుపై రంకెలేసే మేరుగ నాగార్జున ఎక్కడున్నారు? చొక్కాలిప్పి తిరిగిన ఆదిమూలపు సురేశ్, హెూం మంత్రి వనితలకు ప్రభాకర్‌రెడ్డి బూతులు వినిపించలేదా? లేక జగన్‌కు భయపడి నోరెత్తలేని దుస్థితిలో ఉన్నారా అని ప్రశ్నించారు. ప్రభాకర్ రెడ్డి అనేవాడికి నిజంగా దమ్ము, ధైర్యముంటే, ఎక్కడో అమెరికాలో ఉండి ఫోన్లో మాట్లాడకుండా, రాష్ట్రంలోని గ్రామాల్లోకి వచ్చి మాట్లాడాలి. కంతేరులో దళితులపై కళ్లం హరికృష్ణారెడ్డి దాడిచేస్తే, దానిపై మాట్లాడిన టీడీపీ నేతలు వర్ల రామయ్య, మహాసేన రాజేశ్‌లపై ప్రభాకర్ నోరు పారేసుకోవటం తగదన్నారు. జగన్ రెడ్డికి నిజంగా దళితులంటే గౌరవముంటే, ప్రభాకర్ రెడ్డిని తక్షణమే తీసుకొచ్చి దళితులముందు నిలబెట్టాలి. వైసీపీ, ప్రభుత్వంలోని దళితనేతల్లో నిజంగా ప్రవహించేది దళిత రక్తమే అయితే, ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై ముఖ్యమంత్రిని నిలదీయాలన్నారు. జగన్ రెడ్డికి దళితులు ఇంతకింత చెల్లించే రోజు దగ్గర్లోనే ఉంది. సరైన సమయంలో దళితజాతి కొట్టే దెబ్బతో జగన్, ఆయన అండతో చెలరేగిపోతున్న సన్నాసులంతా రాష్ట్రం నుంచి పరారవడం ఖాయమని మాణిక్యరావు హెచ్చరించారు.

# రాష్ట్రంలో బీసీలు ఉండకూడదా?



**- దాడులు, తప్పుడు కేసులతో బీసీలను వేధిస్తుంటే ముఖ్యమంత్రి మాట్లాడరేం? -**

**- బట్టలు కొన్న డబ్బులు ఇవ్వమని అడిగితే దుర్మార్గంగా దాడిచేసి కొడతారా? -**

**- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర -**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో బీసీలు ఉండకూడదన్నట్టు ముఖ్యమంత్రి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ధర్మవరం చేనేత కార్మికుల బట్టలూడదీసి, కొట్టి హింసించి, ఆ దృశ్యాలను వీడియోతీసి సోషల్ మీడియాలో పెట్టిన వైసీపీనేత అవినాశ్ గుప్తా, అతని సహచరుల దుశ్చర్యపై జగన్మోహన్ రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ .. పోలీసుల చేతగాని తనం వల్లే దళితులు, బీసీలపై రోజూ దాడులు జరుగుతున్నాయి. బట్టల తాలూకా డబ్బు అడిగిన చేనేత కార్మికులని కొట్టి, బట్టలూడదీసి, వీడియోలు తీస్తే పోలీసులు తూతూ మంత్రంగా కేసులు కట్టడం ఏమిటి? బాపట్ల జిల్లాలో బాలుడిపై పెట్రోల్ పోసి తలగబెడితే ప్రభుత్వం, పోలీసుల్లో చలనంలేదు. రాష్ట్రంలో పట్టపగలే బీసీలపై దారుణాలు జరుగుతుంటే డీజీపీ ఏంచేస్తున్నారన్నారు.

### దుర్భరంగా చేనేత కార్మికుల పరిస్థితి

వ్యాపారాల్లో వచ్చే నష్టాలతో బతకలేక జగన్ ప్రభుత్వంలో ఇప్పటివరకు 60 మంది చేనేత కార్మికులు చనిపోయారని కొల్లు రవీంద్ర చెప్పారు. వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి ఏం న్యాయం చేశారో సమాధానం చెప్పాలి. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యనే చేనేత కార్మికుడు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాడన్న అక్కసుతో నడిరోడ్డుపై కిరాతకంగా చంపేశారు. పనిలేక, చేనేత వస్త్రాలు అమ్ముడుపోక, బతుక ుభారమై నేతన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆప్కో వ్యవస్థను ముఖ్యమంత్రి నిర్వీర్యం చేశారు. రాష్ట్రంలో 5లక్షలమంది చేనేత ‘కార్మికులుంటే, ముఖ్యమంత్రి తలాతోకలేని నిబంధనలు పెట్టి, వారిలో కొద్దిమందికే ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నేత కార్మికుల్లో వివిధ రకాల పనులు చేసుకొని బతికే వారుంటే, వారిలో కొందరినే అర్హులుగా ఎలా నిర్ణయిస్తారు? టీడీపీ ప్రభుత్వంలో నేత కార్మికులకు యార్న్ (వస్త్రాలు తయారుచేసేదారం) పై సబ్సిడీ అందించాము. యార్న్ కాట్స్ అందించి, వర్క్ షెడ్లు నిర్మించాము. టీడీపీప్రభుత్వం అందించిన సహాయంతో ఎంతోమంది చేనేతకార్మికులు నెలకు రూ.50వేలనుంచి రూ.లక్షవరకు సంపాదించుకు న్నారు. టీడీపీ ప్రభుత్వం నేత కార్మికులకు అందించిన పథకాలన్నీ రద్దుచేసిన జగన్ రెడ్డి, కేవలం ఏడాదికి రూ.24వేలు, అదీ కొద్దిమందికే ఇస్తే, వారు ఎలా బతుకుతారు? జగన్ పాలనలో చేనేత కార్మికుల పరిస్థితి దుర్భరంగా తయారైంది. జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో అసలు నేతవృత్తి ఉంటుందా.. ఉండదా అన్న సందేహం కలుగుతోందని రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### టీడీపీ ప్రభుత్వం రాగానే బుద్ధి చెబుతాం

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక దారుణంగా, కిరాతకంగా 27 మంది బీసీ నేతల్ని పొట్టనపెట్టుకున్నారు. బీసీలను చంపుతున్నా.. వారి ఆస్తులు ధ్వంసం చేస్తున్నా, వారి ఇళ్లు నేలకూలుస్తున్నా ప్రభుత్వానికి పట్టదు. శ్రీకాళహస్తిలో మునిరాజమ్మ అనే మహిళ దుకాణాన్ని నేలమట్టం చేసి, ఆమెను దుర్భాషలాడి, ఆమెపైనే తప్పుడు కేసులు పెట్టారు. ముఖ్యమంత్రి బీసీలపై పెట్టే తప్పుడు కేసులన్నింటినీ టీడీపీ ప్రభుత్వం రాగానే తొలగిస్తాం. జగన్మోహన్ రెడ్డి అండతో బీసీలను హింసిస్తూ, వారిపై తప్పుడు కేసులుపెట్టే ప్రతి పోలీస్ అధికారికి భవిష్యత్‌లో తగిన విధంగా బుద్ధిచెబుతామని రవీంద్ర హెచ్చరించారు.

### జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమి కొట్టేవరకు బీసీలు విశ్రమించరు.

ముఖ్యమంత్రి సాధిస్తున్న కక్ష సాధింపులు నిలువరించడానికి, వారికి అండగా నిలవడానికే చంద్రబాబు బడుగు, బలహీన వర్గాలవారి కోసం ప్రత్యేక రక్షణచట్టం తీసుకొస్తామని చెప్పారు. బీసీల ద్రోహి అయిన జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమి, తరిమి కొట్టేవరకు బీసీలు ఎవరూ విశ్రమించరు. వైసీపీ నేత దాడిలో గాయపడిన చేనేత సోదరులకు అండగా ఉంటాం. మరోసారి ఇదే విధంగా బీసీలపై దాడులు జరిగితే, కచ్చితంగా డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించి మా సత్తా ఏంటో చూపిస్తామని రవీంద్ర హెచ్చరించారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయింది

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా**

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా విమర్శించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలోని కొంతమంది నీచానికి ఒడిగడుతున్నారు. విశాఖలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత వ్యవహారం పోలీసు వ్యవస్థ తల దించుకునేలా వుందన్నారు. స్వర్ణలత రాష్ట్ర పోలీసు సంఘంలో ఉపాధ్యక్షురాలిగా వుండటం సిగ్గుచేటు. నాడు పోలీసంటే నాలుగో సింహం అన్న స్వర్ణలత బండారం నేడు బయటపడింది. విశాఖ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత వ్యవహారం పోలీస్ కమిషనర్ రంగంలోకి దిగేంతవరకు తెలియలేదు. నేవీ ఉద్యోగుల రిటైర్డ్ కాగా వచ్చిన డబ్బులకు ఎరవేసి.. స్వర్ణలత మనుషులు ట్రాప్ చేశారు. 90 లక్షలిస్తే కోటి రూపాయలిస్తామని వారిని మోసం చేశారు. విషయం తెలిసి పోలీసు కమిషనర్ రంగంలోకి దిగి న్యాయ విచారణ చేస్తే అసలు విషయం బయటపడింది. స్వర్ణలతతోపాటు మరో ముగ్గురికి సంబంధం ఉన్నట్లు తేల్చారు. వారిని అరెస్టు చేయాలనే ప్రయత్నంలో ఉండగా జిల్లా నాయకులు మొదలుకొని రాష్ట్ర నాయకుల వరకు ఆమెను కాపాడే ప్రయత్నం చేశారు. వారిచేతకాక ముఖ్యమంత్రి సలహాదారుడు సజ్జల ద్వారా ఆమెను కాపాడే ప్రయత్నం చేశారు. ఇలాంటి పనులు చేయడం వైసీపీకి సిగ్గనిపించడంలేదని నాగుల్‌మీరా ప్రశ్నించారు.



నేరాలను అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థలో ఉన్న కొంతమంది నేరాలు చేసేవారిని కఠినంగా శిక్షించాల్సిందిపోయి వారే నేరస్థులను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దల అండదండలు నేరస్థులకు మెండుగా ఉంటున్నాయి. చట్టాన్ని రక్షించాల్సిన వ్యక్తులే చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. కంచే చేను మేసే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో మాత్రమే జరుగుతోంది. వైసీపీ నాయకులు ఎవరి ఇష్టప్రకారం వారు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలంటే ఏమాత్రం భయంలేదు. 2024లో ప్రజలు ముఖ్యమంత్రి కుర్చీ పీకనున్నారు. ప్రజల పవర్ అప్పుడు తెలుస్తుంది. రాష్ట్ర రాజధాని విశాఖపట్నం అని చెప్పినప్పటి నుంచి విశాఖలో ప్రతి రోజు అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఏదో ఒక అలజడి రేగుతోంది. పోలీసు దాడులు, రాజకీయ కబ్జాలు అనేకం జరుగుతున్నాయి. స్వయంగా విశాఖకు చెందిన మంత్రి గుడివాడ అమర్నాథ్ భూకబ్జాలు చేస్తున్నట్లు అనేక కథనాలు వెలువడ్డాయి. వైసీపీ ప్రభుత్వం ప్రశాంతంగా ఉన్న విశాఖను కలుషితం చేసింది. ఏ-1గా ఉండాల్సిన స్వర్ణలత అనే ముద్దాయిని ఏ-4గా పెట్టారు. ఇందులో ఎవరి పాత్ర ఉందో ప్రజలకు తెలియాలి. స్వర్ణలతపై గతంలో అనేక ఆరోపణలున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు స్వర్ణలతను మళ్లీ విశాఖలో పోస్టింగ్ ఇచ్చారు. స్వర్ణలత ఆగడాలకు అడ్డూ, అదుపు లేదు. దేశ రక్షణ చేసే నేవీ ఉద్యోగులను స్వర్ణలత మోసం చేసింది. ఆమెపై కేవలం కేసు నమోదు చేస్తే సరిపోదు, ఆమెను పదవీచ్యుతురాలిని చేయాలి. ఆమెను పదవి నుంచి తొలగించాల్సిందిగా టీడీపీ డిమాండ్ చేస్తోంది. పోలీసు వ్యవస్థలో మార్పు రావాలి, పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం కలగాలి. నేడు తాడిపత్రిలో ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వైసీపీ నాయకుల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. నాయకుల మాట వినకుంటే పై అధికారులతో ఎక్కడికి ట్రాన్స్ ఫర్ చేస్తారో అని పోలీసుల్లో భయం నెలకొంది. ప్రతిపక్ష నాయకులను భయపెట్టే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది. ఇలాంటి ప్రభుత్వం ఇక మనుగడ సాగించడం కష్టం. రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత సినిమా తీసే స్థాయికి చేరిందంటే అర్థం చేసుకోవచ్చు. ఒక పోలీసు ఇన్స్‌పెక్టర్ ఒక డ్యాన్స్ మాస్టర్ ని పెట్టుకొని డ్యాన్స్ నేర్చుకొని ఆ డ్యాన్స్ ను సోషల్ మీడియాలో పెట్టడం సిగ్గుమాలిన చర్య. ఈమె ధైర్యం వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. డీజీపీ ఈమె పట్ల చర్యలు తీసుకోవాలని నాగుల్ మీరా డిమాండ్ చేశారు.

# జగన్ అసమర్ధ పాలనతో సంక్షోభంలో వ్యవసాయం

- పంటల బీమా, గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్డునపడే పరిస్థితికి వచ్చారు
- ఆత్మహత్యల్లో, రైతుఅప్పుల్లో రాష్ట్రానిదే అగ్రస్థానం
- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**అమరావతి (చైతన్యరథం):** నాలుగేళ్లలో రైతుల్ని నిలువునా ముంచేసి, వారికి దక్కాల్సిన పంటల బీమాసొమ్ము, ఇన్‌పుట్ సబ్సిడీ, గిట్టుబాటు ధర వంటివాటిని తన పార్టీవారికి దోచి పెడుతున్న జగన్మోహన్ రెడ్డికి రైతు దినోత్సవం పేరుఎత్తే అర్హత, హక్కు లేదని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు దినోత్సవం జరిపే అర్హత, హక్కు ఈ ముఖ్యమంత్రికి లేవు. రైతుల సాయం అనే దాన్ని మాటలకు తప్పచేతల్లో అమలు చేయని అసమర్ధ నేత జగన్. రైతులకు అందాల్సిన పంటలబీమాసొమ్ముని తనపార్టీ ఎమ్మెల్యేలకు దోచిపెట్టారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రూ.14లక్షల పంటల బీమా సొమ్ము కాజేశారు. చీనీతోట వేసిన రెండేళ్లకే, తోట దెబ్బతిన్నదని పంటల బీమా పరిహారం కొట్టేశారు. తోట దెబ్బతిన్నదో లేదో పరిశీలించకుండానే అధికారులు అర్హులైనవారికి అందాల్సిన పంటనష్టం పరిహారాన్ని ఎమ్మెల్యేకి దోచిపెట్టారన్నారు.

**ప్రభుత్వసాయం, పథకాలు పొందే రైతుల జాబితాను ఎందుకు రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శించరు?**

పంటల బీమాపరిహారం, గిట్టుబాటు ధర పొందే రైతుల జాబితాను ప్రభుత్వం ఎందుకు రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శించడంలేదనా పుల్లారావు ప్రశ్నించారు. అధికారపార్టీ నేతలు, కార్యకర్తలు రైతుల ముసుగులో కొట్టేసిన ప్రభుత్వసొమ్ము విషయం బయటకు పొక్కుతుందనే వాస్తవాలు ప్రజలముందు ఉంచడంలేదా? రైతులు పండించే ప్రతిపంటకు గిట్టుబాటు ధర కల్పిస్తానని ఎన్నికలకు ముందు జగన్ హామీ ఇచ్చారు. దానికోసం ఆయన ఏర్పాటు చేస్తాన న్న రూ.3వేలకోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నిస్తున్నాం. రైతుల విషయంలో జగన్ అనుసరించిన అసమర్థవిధానాలు వారిని రోడ్డున పడేశాయి. వ్యవసాయం భారమై, పంటలకు గిట్టుబాటు ధరలేక రాష్ట్రంలో 92.5శాతం రైతుకుటుంబాలు అప్పుల్లో మునిగిపోయాయి. ఒక్కో రైతు కుటుంబంపై రూ.2.45లక్షలకు పైగా అప్పుంది. జగన్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలతో, 4ఏళ్లలో రాష్ట్రంలో 3వేలమంది అన్నదాతలు ఉసురు తీసుకున్నారు. రైతులకు అండగా ఉన్నాను.. వ్యవసాయరంగాన్ని ఉద్ధరిస్తున్నాను.. మాది రైతుప్రభుత్వం అంటున్న జగన్ ఉపన్యాసాలు ఆచరణలో అమలు కావడంలేదు. జగన్ చెబుతున్న రైతుసంక్షేమం పత్రికల్లోని ప్రకటనల్లో తప్ప, క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించడంలేదు.

పంటలబీమా సాయం ఎగ్గొట్టడానికే జగన్ రెడ్డి వాతావరణ ఆధారిత బీమా, దిగుబడి ఆధారిత బీమా అని మెలిక పెట్టారు. కేంద్రప్రభుత్వం అమలుచేసే ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన సాయం తప్ప, జగన్ ప్రభుత్వం అదనంగా అర్హులైన రైతులకు రూపాయి ఇవ్వడం లేదని పుల్లారావు విమర్శించారు. పంటలబీమా సొమ్ము రైతులకు ఎగ్గొట్టడానికే జగన్, వాతావరణ ఆధారిత, దిగుబడి ఆధారిత పంటలబీమా అని మెలికపెట్టారు. 9 జిల్లాల్లో వాతావరణ ఆధారిత బీమా కింద ఒక్కరైతుకి రూపాయి అందలేదు. 21జిల్లాల్లో దిగుబడి ఆధారిత బీమా కింద అన్నదాతలకు ఇచ్చింది అరకొరే. ఈ క్రాప్ లో తప్పుడు వివరాలు నమోదుచేసి, వైసీపీ కార్యకర్తలే రైతులసొమ్ముని దిగమింగారు. రైతులఅత్మహత్యల్లోనే కాకుండా అప్పుల్లోకూడా ఏపీ రైతులే దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు. 10లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే, వైసీపీ ప్రభుత్వం కేవలం 1117 కోట్లరూపాయలు మాత్రమే చెల్లించింది. 7 జిల్లాల్లో కోటి లోపే పరిహారం అందింది జిల్లాలవారీగా సాగు విస్తీర్ణం, దెబ్బతిన్న పంటల వివరాలు రహస్యంగా ఉంచుతున్నారు. చిత్తూరు, అన్నమయ్య, గుంటూరు జిల్లాల్లో ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన (దిగుబడిఆధారిత పంటలబీమా)కు అసలు అర్హులే లేరని ప్రభుత్వం తేల్చింది. 21జిల్లాల్లో వాతావరణ ఆధారిత బీమాకింద ఒక్కోజిల్లాకు రూ.50కోట్లకు మించి పరిహారం రైతులకు అందలేదు. నెల్లూరు, కృష్ణా, అనకాపల్లి, విజయనగరం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక్కో జిల్లాకు కోటిరూపాయలలోపే పరిహారం ఇచ్చారు.

**రైతులు పెట్టిన పెట్టుబడి లక్షల్లో ఉంటే, జగన్ ఇచ్చేసాయం వందల్లో ఉంటోంది.**

2021-22లో రాష్ట్రవ్యాప్తంగా పత్తిరైతులు తీవ్రంగా నష్టపోయారు. దిగుబడి ఆధారిత బీమాకింద రైతులకు రూ.189.86కోట్లు కేటాయించి, రూ.120 కోట్లే రైతులకు అందించారు. వాతావరణ ఆధారిత బీమాకింద రూ.148.55కోట్లు కేటాయించి, 103 కోట్లు మాత్రమే, అది కూడా ఆ మొత్తం కేవలం కర్నూలు జిల్లాకే కేటాయించారు. ఈ విధంగా రైతుల్ని వంచిస్తున్నారు. ఈ క్రాప్ నమోదులో తప్పుడు వివరాలు నమోదుచేసి వైసీపీ నేతలు , కార్యకర్తలకే మేలు చేస్తున్నారు. లక్ష్మీరెడ్డి అనే రైతు ఎకరంన్నరలో వరి సాగుచేస్తే అతనికి కేవలం రూ.36 పరిహారమిచ్చారు. మరోచోట రూ.32 ఇచ్చారు. ఇలా రైతులు పెట్టిన పెట్టుబడి వేలు, లక్షల్లో ఉంటే, జగన్ ఇచ్చిన సాయం వందలు, పదుల్లో ఉంది. జగన్ రెడ్డి నిజంగా అర్హులైన రైతులకు న్యాయంచేస్తే వారి వివరాలను రైతుభరోసా కేంద్రాల్లో ఎందుకు ఉంచడంలేదని పుల్లారావు ప్రశ్నించారు.

**చంద్రబాబు గళమెత్తినప్పుడే జగన్‌కు రైతులు గుర్తొస్తారు.**

ఉత్తరాంధ్ర రైతులకు బీమాపరిహారంలో ముఖ్యమంత్రి మొండిచెయ్యి చూపించారు. పంటల బీమా సాయం మొత్తం రైతులు రూపాయి కట్టకుండా మొత్తం తన ప్రభుత్వమే కడుతుందని చెప్పిన జగన్, అచరణలో మాత్రం కేవలం కేంద్రప్రభుత్వమిచ్చే బీమా సొమ్మునే రైతులకు ఇచ్చిచేతులు దులుపుకుంటున్నారు. చంద్రబాబు పంటలబీమా కింద ఐదేళ్లలో రూ.4,007 కోట్లు రైతులకు చెల్లిస్తే, జగన్‌రెడ్డి నాలుగేళ్లలో కేవలం రూ.1965కోట్లు మాత్రమే ఇచ్చారు. జగన్ రెడ్డి రైతువ్యతిరేక విధానాలతో రాష్ట్రంలో ఇప్పటికే 3వేలమంది అన్నదాతలు ఉసురు తీసుకున్నారు. చంద్రబాబు రైతుల కోసం అసెంబ్లీలో పోడియం వద్ద్ కూర్చొని నిరసన తెలిపితే, రాత్రికి రాత్రి రూ.590 కోట్లు పంటల బీమా ప్రీమియం కోసం చెల్లిస్తున్నట్టు జీవో ఇచ్చారు. 2022-23 ఖరీఫ్‌లో రాష్ట్రంలో ఒక్క రైతుకికూడా జగన్ రెడ్డి పంటలబీమా పరిహారం ఇవ్వలేదు. చిలకలూరిపేటలో పంట నష్టపోయిన రైతుల్ని పరామర్శించడానికి చంద్రబాబు వస్తున్నారని తెలిసి, స్థానిక మంత్రి ఒకరోజు ముందు హడావుడిగా కలెక్టర్‌ను పక్కన పెట్టుకొని రైతులవద్దకు వెళ్లారు. తరువాత రైతులకు ఎలాంటి పరిహారం అందింది లేదు. ఉభయగోదావరి జిల్లాల్లో అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే, చంద్రబాబు వెళ్లేవరకు జగన్ స్పందించలేదు. ప్రతిపక్షనేత వస్తున్నారని తెలిశాకే హడావుడిగా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించకుండా చేతులెత్తేశారు. జగన్‌రెడ్డి రైతు వ్యతిరేక విధానాలతో నష్టపోయిన ప్రతి రైతుకి టీడీపీ ప్రభుత్వం రాగానే న్యాయం చేస్తామని చంద్రబాబు ఇప్పటికే భరోసా ఇచ్చారు. రైతుభరోసా కేంద్రాల ముసుగులో రైతుల్ని నిలువునా దగాచేసిన ముఖ్యమంత్రికి రైతుదినోత్సవం పేరెత్తే అర్హత లేదని పుల్లారావు స్పష్టం చేశారు.

# అనంతబాబు సభను అడ్డుకుని తీరతాం

- టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్. రాజు -



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం) :** వైసీపీ ప్రభుత్వ దళిత ద్రోహిగా మారిందని, దళిత బిడ్డను ఘోరంగ హత్య చేయడమే కాకుండా శవాన్ని డోర్ డెలవరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు బహిరంగ సభ నిర్వహించడం అప్రజాస్వామికమని టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్. రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను హతమార్చిన వ్యక్తి సభలు పెట్టడంతోనే దళితుల పట్ల ప్రభుత్వ వైఖరి అర్థమవుతోందన్నారు. అనంతబాబు చేపట్టబోయే బహిరంగ సభను అడ్డుకుని తీరతామన్నారు. ఒక హంతకుడి సభకు ప్రభుత్వమే ఏర్పాట్లు చేయడం దారుణమని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా సభకు ప్రజలను తరలిస్తున్నారని, అక్కడ ఏం జరిగినా ప్రభుత్వం, ఎస్పీదే బాధ్యత అని టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్. రాజు వ్యాఖ్యానించారు.

# యువగళం దెబ్బతో వైసీపీ నేతల్లో ఓటమి భయం

- గొంతులు కోయడంలో జగన్‌రెడ్డిని, అనిల్ కుమార్‌ను మించినవారు ప్రపంచంలోనే లేరు
- ప్రసన్నకుమార్ రెడ్డి హద్దులు మీరిన భాషే వచ్చే ఎన్నికల్లో ఓడిస్తుంది
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్రయాదవ్



**కావలి (చైతన్యరథం):** యువగళం పాదయాత్ర దెబ్బతో వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు ఓటమి భయం పట్టుకుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్రయాదవ్ అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో యువగళం పాదయాత్ర ప్రదేశంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ రోజుకో సవాల్ విసురుతున్నారు. దమ్ముంటే తనపై పోటీకి రావాలని కనిపించిన వారినల్లా రెచ్చ గొడుతున్నారు. లోకేశ్‌కు సవాల్ విసిరే స్థాయి, సత్తా అనిల్ కుమార్‌కు లేవు. లోకేశ్‌ను నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలంటున్న అనిల్ కుమార్, ముందు జగన్మోహన్ రెడ్డిని అక్కడ పోటీకి నిలపాలి. జగన్ నెల్లూరు సిటీ నుంచి బరిలో దిగితే, అతనిపై పోటీచేయడానికి టీడీపీ కార్యకర్త చాలు..శిఖరం లాంటి లోకేశ్ అక్కడ అవసరంలేదు. రూ.200 కోట్లు ఖర్చుపెట్టి, నన్ను ఓడించడానికి తెలుగుదేశం నేతలు ప్రయత్నిస్తున్నారని అనిల్ కుమార్ వగలమారి ఏడుపులు ఏడుస్తున్నారు. వైసీపీనేతలు, కార్యకర్తలే అనిల్ కుమార్ నుంచి తమకు విముక్తి కల్పించాలని లోకేశ్‌కు లేఖల రూపంలో మొరపెట్టుకుంటున్నారన్నారు.

దేవుళ్ల ముందు ఉత్తుత్తి ప్రమాణాలతో అనిల్ కుమార్ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అనిల్ కుమార్‌ను మేము బలహీనుడిగా చూడటం లేదు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికంటే పదింతలు ఎక్కువ ఖర్చుపెట్టే అనిల్ కుమార్ బలాన్ని మేము గుర్తించాము. టీడీపీ నేత అజీజ్‌కు నష్టం కలిగిందని, అయనకి అన్యాయం చేశారని అనిల్ కుమార్ మాట్లాడటం సిగ్గుచేటు. గతంలో అజీజ్ మేయర్‌గా వైసీపీ నుంచి గెలిస్తే, ఆ పార్టీ నేతల పోరు పడలేక ఆయన టీడీపీలో చేరాడని ఖురాన్ పేరుతో అవమానించారు. టీడీపీలో చేరిన అజీజ్ ను మేము గౌరవించాము. పార్టీపరంగా పదవులిచ్చి, అయన మాటకు విలువిచ్చి నడుచుకున్నాం. అజీజ్ కు ఎలా న్యాయం చేయాలో మా పార్టీ చూసుకుంటుంది అనిల్ కుమార్. ఆయన గురించి ఆలోచించకుండా ముందు మీ బాబాయ్‌కు ఎలా న్యాయం చేయాలో ఆలోచించు. గొంతులు కోయడంలో జగన్ రెడ్డి, వైసీపీ నేతలే నిష్ణాతులని తెలుసుకో అనిల్ కుమార్ అని రవిచంద్ర హితవు పలికారు.

మాపార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడుతున్న అనిల్ కుమార్ ముందు జగన్ నిర్వాకాలపై సమాధానం చెప్పాలి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఏంఅర్హత ఉందని జగన్ ఆయనకు రాజ్యసభ ఇచ్చారు. గతంలో జగన్‌ను తిట్టాడని, ప్రభాకర్ రెడ్డిని అనిల్ కుమార్ వైసీపీలో చేర్పించారా? యల్లసిరి గోపాల్ రెడ్డిని కాదని, వేమిరెడ్డికి రాజ్యసభ ఇచ్చింది మీస్వార్థంకోసం కాదా? ఆదాలప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ గా ఉంటే, ఆయన్ని పక్కనపెట్టి, వేమిరెడ్డిని అందలం ఎక్కించారు . నెల్లూరు రూరల్ నియోజకవర్గ బాధ్యతలు ఆనం విజయ్ కుమార్ రెడ్డికి ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలి.. బీదమస్తాన్ రావుకి రాజ్యసభ ఇవ్వడానికి, జగన్ రెడ్డి ఎందరి గొంతులు కోశారో సమాధానంచెప్పాలి. ఆనం రామనారాయణరెడ్డి వైసీపీలో చేరితే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. టీడీపీలోకి వస్తే తప్పంటున్నారు. జగన్ పాదయాత్ర సమయంలో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆయన వెంట నడిచారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ఎవరూ అనాడు జగన్‌తో లేరు. అనిల్ కుమార్, జగన్మోహన్ రెడ్డిల రెండు నాల్కల ధోరణి ప్రజలకు అర్థమైంది. వై.ఎస్.విజయమ్మను పార్టీ గౌరవాధ్యక్షురాలి పదవినుంచి జగన్‌ఎందుకు తప్పించాడో సమాధానం చెప్పాలి. తన తల్లిని, తండ్రిని, చెల్లిని తిట్టినవారికి మంత్రిపదవులిచ్చి, వారిని చెరోపక్కన పెట్టుకొని జగన్ రాష్ట్రాన్ని పాలిస్తున్నారు.

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గతంలో రాజశేఖర్ రెడ్డిని బూతులు మాట్లాడారు. రక్తం తాగుతున్న రాజశేఖర్ రెడ్డి అని, నరమాంస భక్షకుడని ఎవరినైతే అన్నారో, తరువాత అయన పంచనే ప్రసన్నకుమార్ రెడ్డి చేరారు. ప్రసన్నకుమార్ రెడ్డి నీ బాగోతం, నీ దోపిడీ అంతా ప్రజలకు అర్థమైంది. ఇప్పుడు మీరు మాట్లాడే భాషే 2024 ఎన్నికల్లో మిమ్మల్ని ఓడిస్తుంది. వైసీపీ నేతలు, ఆపార్టీ నీలి మీడియాకు నిజంగా ధన్యవాదాలు చెబుతున్నాం. 5 కోట్ల ఆంధ్రులంతా తమ భవిష్యత్ నాయకుడు లోకేశ్ అని గుర్తించేలా చేసినందుకు ధన్యవాదాలు చెబుతున్నాం. లోకేశ్ సత్తా, సమర్థత తెలుసుకొని ఇప్పుడు ఆయనపై మీరుచేస్తున్న ఎదురుదాడితో అయన మరింత రాటుదేలుతున్నారు. యువగళం పాదయాత్ర ముగిసేలోపు ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి, జగన్‌కు అంతిమ వీడ్కోలు పలకడం ఖాయమని రవిచంద్ర అన్నారు.



# ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం ప్రభాకర్ రెడ్డికి అలవాటే

- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి -

**కావలి (చైతన్యరథం):** వచ్చేఎన్నికల్లో ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎక్కడినుంచి పోటీ చేసినా ఓడిపోవడం ఖాయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రదేశంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ.. 1999కి ముందు కాంగ్రెస్‌లో జనార్థన్ రెడ్డి గ్రూపులో ఉన్న ప్రభాకర్ రెడ్డి, 1999లో తెలుగుదేశంలో చేరారు. తరువాత 2004లో రాజశేఖర్ రెడ్డితో కాంగ్రెస్ కండువా వేయించుకున్నారు. 2019లో వైసీపీ గూటికి చేరారు. 2024లో మరలా పార్టీ మారితే నిజంగా ప్రభాకర్‌రెడ్డి రికార్డు సృష్టించినట్టే. ఇలా అవసరాన్నిబట్టి, ఏ ఎండకు ఆ గొడుగుపట్టడం, ఏ రోటికాడ పాట ఆ రోటికాడ పాడటం ప్రభాకర్ రెడ్డికి బాగా అలవాటైన విద్యేనన్నారు. నా ఓటమి గురించి, లోకేశ్ ఓటమిపై మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి, వచ్చే ఎన్నికల్లో గెలుస్తానని ధైర్యంగా చెప్పగలరా? దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ప్రణబ్ ముఖర్జీ, ప్రధానిగా చేసిన పీ.వీ.నరసింహారావు, ఉపరాష్ట్రపతిగా పనిచేసిన నెల్లూరు ముద్దుబిడ్డ వెంకయ్యనాయుడు ఎన్నిసార్లు ఎన్నికల్లో గెలిచారు? ప్రభాకర్ రెడ్డీ.. ఎన్నికలంటే గెలుపోటములు కాదు. ప్రజల్లో ప్రజానాయకుడిగా ఉండి, వారి మనసుల్లో స్థానం సంపాదించాలి. నాది ఎప్పుడూ ఒకేపార్టీ.. ఒకే సిద్ధాంతం. ఏ పార్టీ మారితే గెలుస్తాను అని సర్వేలు చేయించుకోవడం.. ఎన్నికలు దగ్గరకు రాగానే జెండా మార్చడం, గెలిచాక మరలా ఎలా కోట్లు సంపాదించాలనే విషయాలు ప్రభాకర్ రెడ్డికి తెలిసినంతగా మరే నాయకుడికి తెలియదు. ఓడిపోతే పార్టీలు, నాయకులు ఉండరంటే బీజేపీ ఇప్పుడు దేశాన్ని ఎలా పరిపాలిస్తోంది? జనం కోసం జనం మధ్యన బతికేవారికి ఎప్పుడూ ఓటమిఉండదు. నేను తరిమేస్తే పార్టీనుంచి వెళ్లిపోయే వారు నాయకులు ఎలా అవుతారో ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

లోకేశ్ తన పాదయాత్రలో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల పాపాల చిట్టా విప్పుతున్నారు. ప్రభాకర్ రెడ్డిపై పీకే బృందం జగన్‌కు వాస్తవాలు చెప్పడంతో ఆయనకు నిద్రపట్టడంలేదు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యవహారశైలిని మేము పట్టించుకోం. గెలిచే గుర్రాలపై ముందే బెట్టింగ్ పెట్టినట్టు, ప్రభాకర్‌రెడ్డి ముందే పసిగట్టి గెలిచే పార్టీలోకి చేరుతుంటారు. గెలవడానికి పెట్టుబడిపెట్టి, గెలిచాక దానికి పదింతలు ప్రజల నుంచి, ఇతర మార్గాల్లో వసూలు చేసుకుంటారు. ప్రజా నాయకుల మైన మమ్మల్ని మార్చడం నీ తరంకాదు ప్రభాకర్ రెడ్డి. అలానే నీ లాంటి అవకాశ వాదులు, అవినీతిపరుల్ని మార్చడం మా వల్ల కాదని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# సంక్షేమానికి పెద్దపీట వేసింది చంద్రబాబు

**- మాజీ మంత్రి కోండ్రు -**

రాజాం (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా, చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్నపదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను, పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించిందని, అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేసింది చంద్రబాబు అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. సమర్థవంతమైన ఆర్థిక విధానాలే నిజాయితీగల రాజకీయాలకు బాటలు అని నమ్మి, ఆర్థిక సంస్కరణల ద్వారా నిరూపించి చూపిన మొదటి ఆర్థిక రాజకీయవేత్త చంద్రబాబు అని అన్నారు. రాజకీయ జీవితంలో ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు భరోసా ఇస్తూ మినీ మానిఫెస్టోను ప్రజలకు పరిచయం చేస్తూ ప్రజలకు భరోసా కల్పించారన్నారు. భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సుయాత్రతో రాష్ట్రంలో ప్రజలనుండి మంచి స్పందన వస్తుందన్నారు. మినీ మానిఫెస్టోతో సామాన్య ప్రజానీకానికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. పట్టణాల నుండి గ్రామాల వరకు నాయకులతో కలిసి బస్సు యాత్ర చేస్తుంటే మహిళా ప్రజానీకం మంగళ హారతులు ఇస్తూ అశేష



ప్రజావాహిని ఘన స్వాగతం పలకడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యి పేద మధ్యతరగతి కుటుంబీకులు కనీస నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితికి తీసుకొచ్చి జె టాక్సులతో ప్రజల నడ్డివిరుస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి కేవలం బీసీ ఫెడరేషన్లను అప్పులు తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. నిరుద్యోగులు రాష్ట్రంలో కోటిన్నరకు పైగా ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి 2 లక్షల 30వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు. వైసీపీ నాలుగేళ్ళలో ఒక జాబ్ కాలండర్‌ను అమలు చేయడంలో కాని డీ ఎస్సీ గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేక పోయారన్నారు. పరిశ్రమలు మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేక ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయని విమర్శలు ఘుప్పించారు. విశాఖపట్టణంలో మూడుసార్లు విశాఖ సమ్మిట్ సదస్సులు పెట్టి 16 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు.

### ఆరు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం

నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు అకాశాన్నంటుతున్నాయి. పెట్రోల్. డీజిల్ ధరలు బాగా పెరిగాయి. వంటగ్యాసు పెరిగింది కరెంటు చార్జీలు పెరిగాయి. కరెంటు కోతలు తీవ్రంగా ఉన్నాయన్నారు. కరెంటు చార్జీలుసీఎం జగన్ పెంచుకుంటూ పోతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో కేవలం విధ్వంసం తప్ప ఏం లేదన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజలను నట్టేట ముంచారన్నారు. వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా పోలీసులను సీఐడీను అడ్డంపెట్టుకొని అక్రమకేసులు దాడులకు చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని 10 అక్షల కోట్లకు పైగా అప్పులు చేసి సంక్షేమం అమలు చేయడం కాదు సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని ప్రకటించి పేదల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధిని చాటుకుని బీసీలను ఆదుకుని,ప్రజలకు అండగా నిలిచి. సంక్షేమం అభ్యున్నతి వైపు తీసుకెళ్లే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని కోండ్రు అన్నారు.

# ధర్మవరం చేనేతలపై దాడిని ఖండించిన టీడీపీ అధినేత చంద్రబాబు

- దాడికి గురైన ధర్మవరం చేనేత వ్యాపారులకు చంద్రబాబు ఫోన్‌లో పరామర్శ
- బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత.
- తెలుగుదేశం పార్టీ మీకి అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా
- ఘటనపై డిజిపి స్పందించాలని పరిటాల సునీత డిమాం

ధర్మవరం (చైతన్యరథం): ఇటీవల విజయవాడలో ఆలయం వస్త్ర వ్యాపారి, వైసీపీ నేత అవినాష్ గుప్తా ధర్మవరం చేనేత వ్యాపారులపై దాడి చేయడం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. శనివారం మాజీ మంత్రి పరిటాల సునీత ధర్మవరం లోని బాధిత వ్యాపారులు గిర్రాజు శశి, ఆనంద్ ఇళ్లకు వెళ్లారు. రెండు కుటుంబాల వారిని పరామర్శించారు. ఈ దాడి ఎందుకు జరిగింది అంతకు ముందు జరిగిన పరిణామాలు ఏంటన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత టిడిపి అధినేత చంద్రబాబుతో నేరుగా బాధితులకు ఫోన్ ద్వారా మాట్లాడించారు. సుమారు 15 నిమిషాల పాటు చంద్రబాబు బాధితుల తో మాట్లాడారు. అసలు ఏం జరిగిందన్నది తెలుసుకున్నారు. దాడి చేసిన వ్యక్తి ఎవరు? అతని వెనుక ఎవరున్నారు? అన్న విషయాలు ఆరా తీశారు. తమపై దాడి చేసిన అవినాష్ మా వెనుక వైసిపి వారు ఉన్నట్టుగా చెప్పారని అయితే ఎవరున్నారన్నది తనకు తెలియదని చంద్రబాబుకు వివరించారు. హైదరాబాదులో కూడా చాలా మంది వ్యాపారులను మోసం చేసి అక్కడి నుంచి విజయవాడకు మకామ్ మార్చినట్లు తెలిపారు. తాము చాలా రోజుల నుంచి చీరలు ఇస్తున్నామని అయితే డబ్బు అడిగినప్పుడల్లా ఇవ్వకుండా



బెదిరింపులకు గురి చేసే వారని అన్నారు. అందుకే విజయవాడకు నేరుగా వెళ్లి డబ్బులు అడగ్గా తమపై దాడి చేసి విచక్షణారహితంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తాము దీనిని బయట చెప్పుకోలేదన్నారు. కానీ ధర్మవరంలో వ్యాపారులందరినీ బెదిరించడానికి తమపై దాడి చేసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశారని గిర్రాజు శశి అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. టీడీపీ మీకు అండగా ఉంటుందని ఈ ఘటనలో దాడులకు పాల్పడిన వారిని శిక్షించే వరకు టీడీపీ పోరాడుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి దాడులు ఎక్కువయ్యాయని ఇప్పుడు సౌమ్యంగా వ్యాపారాలు చేసుకునే వారిని కూడా వదలడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత గిర్రాజు శశి తో పాటు ఆనంద్ సతీమణి సుశీలను కూడా పరామర్శించారు. మీరు ఏమాత్రం అధైర్య పడవద్దని చంద్రబాబు నాయుడు గారితో పాటు ధర్మవరంలో శ్రీరామ్ మీకు అండగా ఉంటారని స్పష్టం చేశారు. రాష్ట్ర డిజిపి ముఖ్యమంత్రి ఉన్న ప్రాంతంలో ఇలాంటి దాడులు జరిగితే ఇక మిగిలిన ప్రాంతాల్లో ఎలా ఉంటుందని పరిటాల సునీత ప్రశ్నించారు. ధర్మవరం చేనేత వ్యాపారులు చాలా సౌమ్యంగా ఉంటారని లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తుంటారని అన్నారు. వ్యాపార లావాదేవీల్లో భాగంగా అప్పు ఇస్తే ఇలా దాడులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడి చేసిన అవినాష్ వైసీపీ నేతగా చెబుతున్నారని అతను ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని పరిటాల సునీత డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ బాధితుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. మరోవైపు గిర్రాజు శశి మాట్లాడుతూ తాము ఎవరితోనూ గొడవలు పడే ఉద్దేశం లేదని డబ్బు అడిగినందుకే ఇలా దాడులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఏ వ్యాపారిపై దాడి జరగకుండా చూడాలని అదే తమకు చాలని శశి అన్నారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదికన పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం

- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలను ధనికులుగా చేసేందుకు శ్రీకారం చూడతాం





**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో నిర్వహిస్తున్న బస్సు యాత్రలు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా జరిగాయి. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు జరిగిన బస్సు యాత్రల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టీడీపీ అదికారంలోకి రాగానే రాష్ట్రంలో ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తామని నేతలు హామీ ఇచ్చారు.**

### నేటి (09-07-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రలు

**జోన్-1:**

అరకు పార్లమెంట్‌లోని సాలూరు నియోజకవర్గంలో సాలూరు ముత్యాలమ్మ టెంపుల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:**

అమలాపురం పార్లమెంట్‌లోని రామచంద్రపురం నియోజకవర్గంలో గొళ్లపాలెం ధనమ్మతల్లి టెంపుల్ టెంపుల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:**

యవాద పార్లమెంట్‌లోని విజయవాద తూర్పు నియోజకవర్గం చుట్టుగుంట సెంటర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4 :**

రాజంపేట పార్లమెంట్‌లోని మదనపల్లె నియోజకవర్గంలో రామసముద్రం మండలం వంగనిపల్లె నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-1లో..**

బొబ్బిలి నియోజవకర్గంలో బస్సుయాత్ర బస్సు యాత్ర కార్యక్రమం నియోజకవర్గ ఇంచార్జ్ బేబీ నాయన అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా తెర్లాం మండలం, పెరుమాలి గ్రామంలోని రాధా కళ్యాణ మండపం వద్ద నాయకులు,కార్యకర్తలు హాజరై బస్సు యాత్ర ను ప్రారంభించారు. అనంతరం పెరుమాలి నుండి ఆమిటి సీతారామపురం గ్రామం చేరుకొని అక్కడ ఎత్తిపోతల పథకం సందర్శించారు. బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. భోజన విరామం అనంతరం బైక్ ర్యాలీగా బయలుదేరి, దక్షిణ దేవుడి వద్ద నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద రహదారిని, రామన్నదొరవలస వద్ద ఉన్న టిడ్కో ఇళ్లను సందర్శించారు. రామభద్రపురం మండల కేంద్రం చేరుకొని మహిళలతో సమావేశం నిర్వహించారు. రామభద్రపురం జంక్షన్ వద్ద బీటీ రోడ్డును సందర్శించారు.

ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావు, గుమ్మిడి సంధ్యారాణి, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, నియోజకవర్గ ఇంచార్జ్‌లు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు, కర్రోతు బంగారు రాజు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు అర్పీ భంజ దేవ్ మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, నియోజకవర్గ ఇంచార్జిలు కోళ్ల లలితకుమారి, బొబ్బిలి చిరంజీవులు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తెంటు లక్ష్మి నాయుడు, కరణం శివరామకృష్ణ, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, చింతల రామకృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పార్లమెంటు పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పార్టీ సీనియర్ నాయకులు గొట్టపు వెంకటనాయుడు, కంది చంద్రశేఖర్, సువ్వాడ రవిశేఖర్, పతివాడ తమ్మినాయుడు, ముఖ్య నాయకులతో పాటు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జోన్ -3లో..**

భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర శనివారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో ఇంఛార్జి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంబమయింది. ఉదయం విసన్నపేట వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్, జగజీవనరామ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు, అనంతరం మద్దులపర్వ చింతలపూడి ఎత్తిపోతల పథకం పైలాన్ వద్దకు చేరుకుని సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

## గోదావరి తల్లి నీరు నాగార్జున సాగర్ కాలువల్లో పారించాలి

మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ...గోదావరి తల్లి నీరు నాగార్జున సాగర్ కాలువల్లో పారించాలి అనేదే నా లక్ష్యం. నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని నాశనం చేశారు. లక్షలాది ఎకరాలకు, లక్షలాది రైతులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు నాయుడు ఆలోచించారు, 5 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి బహిరంగ సభ ఏర్పాటు చేస్తే లక్ష మంది రైతులు వచ్చారు, అలాంటి ప్రాజెక్టును దెబ్బతీశారు. సిమెంట్, కంకర, ఐరన్ అన్నీ ఎత్తుకు పోయారు. ఇప్పటికీ కాల్వలకు నీరు విడుదల చేయలేదు. చెరువుల్లో మట్టి తవ్వకోడానికి కాలువల్లో నీరు రానివ్వలేదు. బావుల్లో నీరు లేక గ్రౌండ్ వాటర్ లేదు, 3 లక్షల ఎకరాల అయుకట్టుకి నీరు వస్తాయి. మనం అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారు, నాగార్జున సాగర్ కాలువల్లో చింతలపూడి ఎత్తిపోతల గోదావరి నీరు పారించాలి, పేదవాడికి ఇళ్ళ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ తో పాదయాత్ర చేస్తానన్నారు.

ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లడుతూ.. సంపద సృష్టించి చంద్రబాబు పాలన చేస్తారు. అనంతపురం జిల్లాలో కియా మోటార్ పరిశ్రమ వచ్చిన తర్వాత జిల్లాలో కోటి రూపాయలకు ఎకరం పోయిందని గుర్తుచేశారు. నేడు భవిష్యత్ గ్యారంటీ అనే మాటను రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతీ ఆడబిడ్డ కూడా 18 ఏళ్లు నిండి ప్రతి ఆడ బిడ్డకి రూ.1500 నెలకిచ్చే పథకం, తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 ఇస్తాము. దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా ఉంటాము. 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తాము. నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు 3వేల నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులను చేసే పూర్ టు రిచ్ పథకం కింద ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం వస్తుందన్నారు.

పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ.. పనికి రాని చెత్త మనుషులు అయనను పనికి రాడంటే లోకేష్ ఒక శక్తిలా పాదయాత్ర చేస్తున్నారు, కృష్ణా జిల్లా అంటే దేవినేని ఉమా, ఉమా అంటే కృష్ణా జిల్లా. దేవినేని ఉమా ను మైలవరం నుంచి అఖండ మెజారిటీ తో గెలిపించాలి, చంద్రబాబు మది ఎరిగిన వ్యక్తి దేవినేని ఉమా. తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డు పెట్టుకొని లక్ష కోట్లు దండుకొని చిప్ప కూడు తిన్న వ్యక్తి జగన్ రెడ్డి. ఇద్దరు పిల్లలు కలిసి నివాళులు అర్పించే అదృష్టం లేదు వైస్సార్ కు. మిమ్మల్ని మీ తండ్రి హైదరాబాద్ లో ఎందుకు ఉండొద్దన్నారో ప్రజలకు చెప్పగలవా జగన్ రెడ్డి. మీ నాన్న ఆత్మ క్షోభస్తుంది జగన్ రెడ్డి. మీ అమ్మ, చెల్లెలు ఎక్కడ జగన్ రెడ్డి. అమ్మకు అన్నం పెట్టని వాడు చెల్లికి బంగారం పెడతాడంట, ఆఖరికి మీ బాబాయి ని కూడా వదల్లేదు, మీ నాన్న ఆశీస్సులు నీకు ఎందుకు ఉంటాయి జగన్ రెడ్డి. ఇది రైతు దినోత్సవం కాదు వైస్సార్ ఆత్మ క్షోభ దినోత్సవం, 2004 లో మీ అస్తులెంత, ఇప్పుడు మీ అస్తులెంత జగన్ రెడ్డి. నువ్వు ఎం పని చేసి సంపాదించావ్ అని నువ్వు దేశంలో ధనిక సిఎం అయ్యావు. రాబోవు ఎన్నికల్లో దళితులంతా కలిసి చంద్రబాబు, ఉమా ను గెలిపించాలని కోరుతున్నానన్నారు.

పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. జగన్ దుర్మార్గుడు. నవ మోసాలతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజా వేదిక కూల్చారు. జాబ్ క్యాలెండర్ లేదు. వారంలో సీపీఎస్ రద్దు లేదు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. లులు తెలంగాణ కు పోయింది. అమరరాజా బ్యాటరీ పోయింది. అన్ని వర్గాలను అణచి వేసే ధోరణి ఉంది. దారుణ హత్యలు జరుగుతున్నా చర్యలు లేవు. ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. అరాచక రాజ్యంపై తిరగ బడాలి.

16లో..

చైతన్యరథం

# రాష్ట్రంలో ప్రాజెక్టులను యుద్ధ ప్రతిపాదికన పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం

15వ పేజి తరువాయి

26 మంది బీసీ లను పొట్టన పెట్టుకున్నారు. అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, నాతో పాటు అనేక మంది బీసీ నేతల పై వేధింపులకు పాల్పడ్డారు. అభివృద్ధి లేదు. 8 సార్లు కరెంటు బిల్లులు పెంచారు. జే బ్రాండ్ మద్యంతో దోచుకుంటున్నారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా మూలాలు ఏపీ లో ఉంటున్నాయి. మినీ మ్యానిఫెస్టో ట్రైలర్ మాత్రమే. యువగళం ప్రభంజనంలో జగన్ బంగాళాఖాతంలో కలవడం ఖాయం. అక్రమ కేసులు పెట్టిన అధికారులను బజారుకీడుస్తాం.

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. పోలవరం, చింతలపూడి, పట్టిసీమలలో ఉమా కష్టం ఉంది. రాష్ట్ర మొత్తం సాగునీరు అందించే విషయంలో ఉమా పాత్ర ఉంది. జగన్ పరిపాలన అంతా ఇసుక, ల్యాండ్, మద్యం మాఫియా. వైసీపీ మైలవరం ఎమ్మెల్యే ఇసుక దోపిడీ అంతా ఇంతా కాదు. తండ్రి, కొడుకులు చెప్పేవి అన్ని అబద్ధాలే. అభివృద్ధిని గాలికి వదిలేసిన దద్దమ్మ ఎమ్మెల్యే. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.. ఇలా మీ రెడ్లే మిమ్మల్ని అసహ్యించుకుంటున్నారు. కమ్మ వారిని ఆర్థికంగా నాశనం చేయాలనుకోవడం దారుణం. చేనేత వర్గానికి చెందిన వారిని విజయవాడలో బట్టలు ఊడదీసి కొట్టారు. వ్యాపారాలు కూడా చేసుకోలేని పరిస్థితి. ప్రతి ఒక్కరిని భయపెట్టే పరిస్థితి. టీడీపీకి లోకేష్ ఒక ఎసెట్. వైసీపీ అరాచక శక్తులు కలిసిన మూక. అది ఒక పార్టీ కాదు. రాష్ట్రంలో వైసీపీ దొంగలు పడ్డారు. ఒకర్ని తంతే పది మందిని తన్ని ప్రతి నియోజకవర్గంలో 50 వేల ఓట్లు మెజార్టీ తీసుకు రాగలిగిన వ్యక్తులే పోలింగ్ బూతుల్లో కూర్చోవాలి. పోలింగ్ బూతుల్లో అరాచకాలు సృష్టించేందుకు వైసీపీ నేతలు వెనుకాడరు.

నాగుల్ మీరా మాట్లాడుతూ.. జగన్ తనను తానే ఓడించుకుంటారు. ఒక్కసారి సీఎం చేయండి అని ఎందుకు అన్నారంటే ఒకసారి ఓటు వేసిన వ్యక్తి రెండోసారి ఓటు వేయడని తెలుసు ఆయనకి. 30 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. ఉచితంగా 3 గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2024లో జగన్ రెడ్డి కుర్చీని పీకుతాము. బిడ్డల భవిష్యత్ కు, ఆడబిడ్డల రక్షణకు, అమరావతికి, అన్ని వర్గాల అభివృద్ధికి చంద్రబాబు సీఎం అవ్వాలి. బస్సు యాత్ర టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపుతోంది.

చింతలపూడి ఎత్తిపోతల పథకం పైలాన్ వద్ద తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్, నియోజకవర్గ పరిశీలకులు ఎం. దారు నాయక్, నాయక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జువ్వా రామకృష్ణ, రాష్ట్ర పార్టీ మాజీ కార్యదర్శులు కోమటి సుధాకర రావు, జంపాల సితారామయ్య, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, పార్టీ నేతలు ముప్పిడి నాగేశ్వర రెడ్డి, చెరుకూరి రాజేశ్వర రావు, అచంట సునీత, నియోజకవర్గ ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. అక్కడ నుండి రెడ్డిగూడెం మండలం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన బస్సు యాత్ర బృందం, రంగాపురం మామిడి తోటలో భోజన విరామం, మైలవరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘన నివాళి, అనంతరం జి.కొండూరులో ఎస్.ఎం.స్కూల్ వద్ద రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జోన్-4 లో..**

భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్ర పుంగనూరు నియోజకవర్గంలో గుడిసిబండ టోల్ ప్లాజా నుండి ఘనంగా ప్రారంభించి అక్కడినుండి టిడ్కో గృహాలను సందర్శించి, పుంగనూరు పట్టణం ఉర్దూ స్కూల్ దగ్గర సెల్ఫీ తీసుకున్నారు. అలానే ఎన్టీఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీని ఏర్పాటుచేసి ఎన్టీఆర్ విగ్రహానికి, ఎన్.రామక్రిష్ణరెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి తరువాత సుగాలి మిట్ట దగ్గర లంబాడి టెంపుల్ సందర్శించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం అక్కడ నుండి వెళ్లి హంద్రీనీవా కెనాల్ లో సెల్ఫీ దిగారు. వర్షం కారణంగా కొంచెం ఇబ్బంది పడ్డారు. ఈడిగపల్లిలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. పక్కనే ఉన్న భీమినేని రెస్టారెంట్ దగ్గర పల్లే నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి, పుంగనూరు పరిశీలకుడు దంపూరి భాస్కర్ యాదవ్, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు, ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ బి ఎన్ రాజసింహులు, మదనపల్లి నియోజకవర్గం ఎక్స్ ఎమ్మెల్యే షాజహాన్ భాష, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్, రాష్ట్ర తెలుగు తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ రామనాథం నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ, రాజంపేట ముఖ్య నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.











## జగన్ నిర్వహించాల్సింది రైతు దగా దినోత్సవం

**- మండిపడ్డ నూజివీడు నియోజవకర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన**

**నూజివీడు (చైతన్యరథం) :** జగన్ ప్రభుత్వం నిర్వహిస్తుంది రైతు దినోత్సవం కాదని, రైతు దగా దినోత్సవం అని మాజీ మంత్రి, నూజివీడు టీడీపీ ఇన్ ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మాత్రమే జగన్‌కు తండ్రి గుర్తుకు వస్తారని, గత ఎన్నికల్లో తండ్రి ఫోటోను, బాబాయి హత్యను, కోడి కత్తి డ్రామాను ఉపయోగించి ఒక్క



అవకాశం ఇవ్వండి అంటూ అందరి కాళ్లు పట్టుకొని అధికారంలోకి వచ్చిన వ్యక్తి జగన్ అన్నారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నడంతో తండ్రి జయంతి పేరుతో రాజకీయ లబ్ధి కోసం రైతు దినోత్సవం అని అంటున్నాడే తప్ప మరొకటి కాదన్నారు. జగన్‌రెడ్డి రైతు ప్రభుత్వం అయితే పంట ప్రోత్సాహకాలు ఎందుకు నిలిపివేశారు? అని ప్రశ్నించారు. మూడు సంవత్సరాల పాటు బిందు సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణను ఎందుకు ఆపివేశారో చెప్పాలన్నారు. మామిడి రైతులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలుపరిచిన వాతావరణ ఆధారిత పంటల బీమాను ఎందుకు నిలిపివేశారో చెప్పాలని నిలదీశారు. ఎరువుల ధరలు ఎందుకు పెంచారు, ధాన్యం కొనుగోలు చేసి దాదాపు ఆరు నెలల నుంచి సంవత్సరం పాటు రైతులను ఆర్బికేల చుట్టూ తిప్పిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

చైతన్యరథం

# రైతుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఇది

- ఏ వర్గం కూడా ఈ ప్రభుత్వం పట్ల సంతృప్తిగా లేరు
- చెన్నేకొత్తపల్లి మండల నాయకులకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన



**రాప్తాడు (చైతన్యరథం):** సీఎం జగన్‌కు రైతులంటే లెక్కలేదని.. మహిళల గురించి అసలు పట్టించుకోరని.. నిరుద్యోగుల ఊసే లేకుండా పోయిందని.. మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు గుప్పించారు. అన్ని వర్గాల వారు ఈ ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారని... అందుకే వారి కోసం తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను తీసుకొచ్చిందని ఆమె తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో చెన్నేకొత్తపల్లి మండల నాయకులతో సునీత సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇన్ చార్జిలు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల నాయకులు, సాధికార కమిటీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాజమండ్రిలో మహానాడు వేదికగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. మహిళలు, యువత, రైతుల పడుతున్న ఇబ్బందులు చూసి చంద్రబాబు ఆరు అద్భుతమైన పథకాలను రూపొందించారని.. ఇది వారి భవిష్యత్ కు గ్యారెంటీగా ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యంగా మహిళల గురించి రూపొందిన ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం, ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి వాటిపై మహిళల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. అలాగే రైతులకు 20వేల రూపాయల సాయం గురించి వివరిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా యువతకు 20లక్షల ఉద్యోగాలతో పాటు 3వేల నిరుద్యోగ భృతి పై హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఈ పథకాలు టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కచ్చితంగా అమలు చేస్తామన్నారు. బీసీలకు రక్షణ చట్టం అన్నది దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకొని రాలేదని సునీత అన్నారు. ఇలాంటి అద్భుతమైన పథకాలతో ప్రజలకు భరోసా ఇస్తున్న పార్టీ తెలుగుదేశం అని సునీత వ్యాఖ్యానించారు. మండల నాయకులంతా ఇక నుంచి ఈ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటా ఈ మేనిఫెస్టో గురించి చర్చ జరిగేలా చేయాలని సూచించారు. ఇప్పటినుంచి పార్టీ కార్యక్రమాల్లో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని ఎన్నికలు ఎంతో దూరం లేవని సునీత అన్నారు.

# సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ అండ్ కో

నందికొట్కూరులో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**నందికొట్కూరు (చైతన్యరథం):** నాలుగేళ్ల వైసీపీ పాలనలో సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేశారని, ప్రజా సమస్యలు గాలికొదిలేసి దోచుకోవడమే లక్ష్యంగా పాలన సాగుతోందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్ ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల పంచాయతీలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ... మహానాడు వేదికగా టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో సాధారణ, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అర్గనైజ్ సెక్రెటరీ, నందికొట్కూరు నియోజకవర్గం అసెంబ్లీలో టీడీపీ ఇన్‌ఛార్జ్ జయసూర్య మాట్లాడుతూ... నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనుహ్యమైన స్పందన లభిస్తోందని, టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ప్రసాద్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మహేష్ నాయుడు, పల్లె రఘురామిరెడ్డి, ఖాత రమేష్ రెడ్డి, శివరామరెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, జానకి రాముడు, జెడ్ వెంకట్ రెడ్డి, స్వామి గౌడ్, మల్లారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మల్లి నరపరెడ్డి, చాంద్ బాషా, సూర్య నాయక్, నాగేశ్వరరావు యాదవ్ , మోహన్ యాదవ్, శివారెడ్డి, స్వామిరెడ్డి, పుల్లారెడ్డి బుచ్చిరెడ్డి, నాగ శేషన్న యాదవ్ రాజు యాదవ్, మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ విజయానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి

- టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు -



**భీమడోలు (చైతన్యరథం):** గుండుగొలను గ్రామంలో శిరిబత్తిన వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన క్లస్టర్ నెం6 సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని బూత్‌ల వారీగా ఉన్న ఓట్లర్లు పరిశీలన, మదింపుపై ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత స్థాయిలో క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇంచార్జులు పనితీరుతోనే టీడీపీ విజయం సాధిస్తుందని దాని కొరకు అందరూ కష్టపడిపని చేసి రాబోయే రోజుల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇటీవల ప్రకటించిన మానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిరిబత్తిన వీరవెంకట సత్యన్నారాయణ, బంటు విజయ్ కుమార్, దూసనపూడి పుల్లయ్య నాయుడు, షేఖ్ మీరా, కరణం పెద్దిరాజు, కళ్లి అప్పారావు, నోచర్ల శ్రీను, యడ్లపల్లి శ్రీ రామకృష్ణ, శేషాపు శేషగిరి, కాకోతుల సోమేశ్వరరావు, క్లస్టర్ 6కు సంబందించి బూత్ ఇంచార్జులు, ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలి

- రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ జయసూర్య



**నందికొట్కూరు (చైతన్యరథం):** కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల పంచాయతిలలో, బి.ఎన్.పాలెంలో పర్యటించిన టీడీపీ భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనేఫెస్టోని గూర్చి వివరించి ప్రజలకు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ, నందికొట్కూరు నియోజకవర్గం అసెంబ్లీలో ఇంఛార్జి జయసూర్య కోరారు. ఈ కార్యక్రమంలో జానకి రాముడు, జెడ్ వెంకట్ రెడ్డి, లింగ స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి నారపు రెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, శివారెడ్డి, పుల్లారెడ్డి,మహేశ్వర రెడ్డి, బాలేశ్వర్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురంలో హై టెన్షన్.. పలువురు టీడీపీ నేతల గృహనిర్బంధం...

## - నేతల హౌస్ అరెస్టులతో ఉద్రిక్త పరిస్థితులు -








**అనంతపురం (చైతన్యరథం):** అనంతపురం జిల్లా వ్యాప్తంగా శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఓ వైపు ముఖ్యమంత్రి పర్యటన... మరోవైపు తెలుగుదేశం పార్టీ నేతల నిరసనలతో జిల్లా ఉడుకెత్తిపోయింది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, పయ్యావుల కేశవ్, జేసీ ప్రభాకర్ రెడ్డి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఉన్నం హనమంతరాయ్‌చౌదరి, మాదినేని ఉమామహేశ్వరనాయుడు, చంద్రదండు ప్రకాష్ తదితరులను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ లు చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం పర్యటన సందర్భంగా పోలీసులు రాయదుర్గంలో భారీ ఆంక్షలు విధించారు. కాగా.. కాల్వ శ్రీనివాసులుకు నోటీసులు జారీ చేయడానికి పోలీసులు వెళ్లగా వాటిని ఆయన నిరాకరించారు. రాయలసీమకు సాగునీరు అందించడంలో సీఎం జగన్మోహన్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ రాయదుర్గం పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయడానికి కాలవ పిలుపునిచ్చారు. దీంతో ర్యాలీ చేయడానికి అనుమతులు లేవంటూ పోలీసులు అడ్డుకొని నోటీసులు ఇచ్చారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి దుర్భిక్ష నివారణ పథకం కింద 32 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించి, 3000 కోట్ల రూపాయలు కూడా ఖర్చు చేయలేదని కాల్వ దుయ్యబట్టారు. రాయలసీమకు కృష్ణా జలాలు అందించే హంద్రీనీవా, గాలేరు హగరి, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగు నీరు అందించే కార్యక్రమం చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అని, రైతుల గొంతు కోసేలా వ్యవహరిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కళ్యాణదుర్గం బయలుదేరిన చంద్ర దండు ప్రకాష్ నాయుడుని అనంతపురం 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ భూ స్థాపితం కావడం ఖాయమని ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువని చంద్ర దండు ప్రకాష్ నాయుడు వ్యాఖ్యానించారు.

# టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో ఇంటింటా సంక్షేమం





**జగ్గయ్యపేట (చైతన్యరథం):** వైసిపి ప్రభుత్వం దోపిడి రాజ్యంగా మారిందని, పేదవాడి రాజ్యం కోసం టీడీపీని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ తాతయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం పేరుతో 10 రూపాయలు ఇచ్చి 90 రూపాయల కొట్టేస్తున్నారని మండిపడ్డారు. అధిక ధరలు, 45 రకాల పన్నులతో ప్రజల్ని పీక్కు తింటున్నారని మండిపడ్డారు. జగ్గయ్యపేట పట్టణంలో 8వ వార్డు 10,11 వ లైన్ లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**- పేదల బతుకు చిత్రం మారాలంటే చంద్రన్నే రావాలి**

**- జగ్గయ్యపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన శ్రీరామ్ తాతయ్య**

ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ త్రాగునీరు, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, పూర్ టు రీచ్ పథకాలు వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స పథకాలతో ఇంటింటా సంక్షేమం సాధ్యమౌతుందన్నారు. పేదల బతుకు చిత్రం మారాలంటే జగన్‌రెడ్డి దోపిడి రాజ్యం పోయి... దార్శనికుడి చంద్రన్న పరిపాలన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ కళ్యాణం బ్రదర్స్, అట్లూరి వెంకటేశ్వరరావు, మారేపల్లి శౌరి, చిలుకూరి వెంకటేశ్వర్లు, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, వేదులాపురి సైదా, గెల్ల వైకుంఠేశ్వరరావు, పున్న ఉపేంద్ర, కోటగిరి సుధాకర్, చిలుకూరి కార్తీక్, అలసకాని నరసింహారావు,మొగిలి శ్రీనివాసరావు, గవిని శ్రీను, పబ్బతి నాని, భాస్కరరావు, కావేటి కోటి, గంజనబోయిన శ్రీను, మార్తి అచ్చయ్య, పసుపునూరి పెద్ద శివ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిన జగన్‌రెడ్డి

- లోకేష్ పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో
- మంగళగిరిలో తెలుగుయువత నేతల ఆధ్వర్యంలో పేదలకు భోజనం అందజేత



మంగళగిరి (చైతన్యరథం) : పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని, టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి పేదవాడి కడుపు కొట్టిందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ అగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ రెడ్డి... గోరంత సాయానికి కొండంత ప్రచారం చేసుకుంటున్నారని, ప్రచారానికి ఖర్చు చేసే దాంట్లో సగమైన క్యాంటీన్ల నిర్వహణకు వినిగియోస్తే పేదవాడు కడుపు నిండేదన్నారు. పేదవాడికి అన్నం పెట్టాలనే సదుద్దేశంతో నారా లోకేష్ గత ఏడాది నుంచి మంగళగిరి పట్టణంలో క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటానికి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా తెలుగుయువత నేతలు మంగళగిరి అన్న క్యాంటీన్ వద్ద పేదలకు భోజనం అందించారు. 150 రోజుల్లో 1900 కి.మీ పైగా పాదయాత్ర చేపడుతూ ప్రజా సమస్యలకై ఉద్యమిస్తున్నారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ... దగాపడ్డ రాష్ట్ర ప్రజలకు అండగా నిలిస్తూ ప్రజలకు లోకేష్ భరోసా కల్పిస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. పాదయాత్రగా 150 రోజులు పూర్తి చేసుకోవడం తెలుగుయువతకు స్ఫూర్తి దాయకమని, వచ్చే ఎన్నికల్లో మంగళగిరి నుంచి లోకేష్ గెలిచి తీరడం ఖాయమన్నారు.

## వైసీపీ నాయకుల తుప్పు వదలగొడుతున్న నారా లోకేష్

- ప్రసన్న కుమార్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది -
- మండిపడ్డ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి -



**కోవూరు (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుండటంతో వైసీపీ నాయకులు నిద్ర పట్టడం లేదని, కాబట్టే లోకేష్‌పై అవాకులు, చవాకులు పేలుతున్నారని పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. ఇంతకాలం పప్పు.. పప్పు అంటూ హేళన చేస్తున్న వైసీపీ నాయకుల తప్పు వదలగొడుతున్నాడని, యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డి పాలెంలో జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రశ్నించిన వాటికి సమాధనం చెప్పుకోలని వైసీపీ నేత ప్రసన్న కుమార్‌రెడ్డి... యువనేత లోకేష్‌పై మాటలదాడి చేయడం దుర్మార్గమన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రసన్నతో సహా వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని అన్నారు. లోకేష్ పప్పు కాదని... వైసీపీ నాయకుల తుప్పు వదలగొట్టే నాయకుడు అని వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. తన సమర్థత ఎంటో పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా లోకేష్ ఇప్పటికే నిరూపించుకున్నాడని, మంత్రిగా ఉన్న సమయంలో 25 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు వేసి గ్రామాలను పెద్దఎత్తున అభివృద్ధి చేశారన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అనేక అవార్డులు గెలుచుకుందని, గ్రామీణాభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా లోకేష్ నిలిపారని అన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేశానని ప్రసన్న కుమార్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని, హుందా రాజకీయాలకు పెట్టింది పేరైన కోవూరు రాజకీయాలను ప్రసన్న కలుషితం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రసన్న కుమార్‌రెడ్డి వ్యక్తిగత దూషణలు మానుకోవాలని, నియోజకవర్గ అభివృధిపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జొన్నాదుల రవికుమార్, కలికి సత్యనారాయణ రెడ్డి, ఇంటురు విజయ్, భుధవరపు శివకుమార్, సోమా గోపాల్ ఉయ్యూరు వేణు, కుక్కంటి గోపాల్, గుంజి శ్రీహరి, ఆజిగంటి రమణయ్య, పడవల అది శేషయ్య, చిలకలూరి నిరంజన్‌రెడ్డి, తాళ్ళపాక లక్ష్మయ్య, కాకి భగవాన్, పులా రాంబాబు, సాలపక్షి, వినయ్, పూలయశ్వంత్, మాన్నేపల్లి లిలావర్ధన్, మన్నెపల్లి పృద్వీ, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రభుత్వం కాదు.. రైతు దగా ప్రభుత్వం...

- జగన్‌పై మండిపడ్డ టీడీపీ నేత భూపేష్ రెడ్డి -



**జమ్మలమడుగు (చైతన్యరథం) :** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, రైతు ఉద్ధారకుడుగా చెప్పుకుంటున్న జగన్... మోటార్లకు మీటర్లు బిగించడం దారుణమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మండిపడ్డారు. శనివారం జమ్మలమడుగులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో వ్యవసాయం పూర్తిగా దెబ్బతిందని, రైతులను పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించి దోచుకుంటున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. టీడీపీ హయాంలో రైతులకు సబ్సిడీ రుణాలతో పాటు... రైతులకు కావాల్సిన యంత్రాలు అందించడం జరిగిందన్నారు. తాను అధికారంలోకి వస్తే గిటుబాటు ధర కల్పిస్తానని హామీ ఇచ్చిన జగన్... ఇప్పటి వరకు ఆ హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రైతు భరోసా పేరుతో దగా చేస్తున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు ఏటా రూ.20,000లు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. టీడీపీతోనే రైతు రాజ్యం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నెమ్మలదిన్నె వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్యానందరావు సమక్షంలో టీడీపీలోకి చేరికలు

- అందరికీ తగు ప్రాధాన్యత ఇస్తాం : సత్యానందరావు -

**కొత్తపేట (చైతన్యరథం) :** వైసీపీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని కాపాడగలిగే శక్తి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు మాత్రమే ఉందని నియోజకవర్గ టీడీపీ నేత బండారు సత్యనందరావు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రావులపాలెం, వేదిరేశ్వరం నుంచి పలువురు వైసీపీ కార్యకర్తలు సత్యానందరావు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీపై ఉన్న మక్కువతో పార్టీలో చేరిన వారందరికీ తగు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికల ముందు జగన్ మాటలు నమ్మి మోసపోయామని,అభివృద్ధి చేస్తారనుకుంటే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, అభివృద్ధి అయినా, సంక్షేమం అయినా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమనే తాము పార్టీలో చేరితున్నట్లు వైసీపీ కార్యకర్తలు వెల్లడించారు. 2014-19 మధ్య కాలంలో సత్యానందరావు ఎమ్మెల్యేగా గెలవకపోయినా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, వచ్చే ఎన్నికల్లో సత్యానందరావును ఖచ్చితంగా గెలిపించుకు తీరాతమన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యపరాజు నరసింహారాజు, గంట సుబ్బారావు, సరిపెల్ల శ్రీనివాసరాజు, సాధనాల శ్రీనివాస్, చిట్టూరి శ్రీను, మాగాపు హరీష్, కుడిపూడి గోవిందు, కుడిపూడి ఫణీకృష్ణ, కుడిపూడి రమణ, మట్టపర్తి చంద్రరావు, కుదుపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ

**- పాల్గొన్న టీడీపీ నాయకులు -**

**పుంగనూరు (చైతన్యరథం) :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం రూరల్ మండలాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. 2019కు ముందు టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మించిన టిడ్కో గృహాల ముందు సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ఉర్దూ భాషను తొలగించి ఇంగ్లీష్ మీడియం తీసుకురావడంతో పలువురు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధ్యాయులు సైతం తమకు ఉర్దూ మీడియామే కావాలని కోరుతున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబును ఒప్పించి ఉర్దూ భాషలోని పాఠశాలను తీసుకొస్తామన్నారు. హంద్రీనీవా కాలవ పరిస్థితులపై వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని గురించి వివరిస్తూ సెల్ఫీ ఫోటో ఛాలెంజ్ విసిరారు. అనంతరం నేతిగుట్లపల్లి ప్రాజెక్టును సందర్శించి ఈ ప్రాజెక్టు వల్ల ప్రజలకు కలిగే లాభాల కంటే నష్టాలే ఎక్కువ అని తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పీలేరు నియోజకవర్గ



టీడీపీ ఇన్‌ఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ నాయకులు షాజహాన్ భాష, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్లమెంట్ టీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, కడప పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ దంపూరి భాస్కర్ యాదవ్, రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలు ఎంతో మేలు చేస్తాయి

ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి రూ.1,22,000 మేర లబ్ధి

పొన్నూరు నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన ధూళిపాళ్ళ

**పొన్నూరు (చైతన్యరథం) :** వైసీపీ పాలనలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా మారిందని, వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయని నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ శనివారం పొన్నూరు మండలం వల్లభరావుపాలెం గ్రామంలో నరేంద్ర ఇంటింటికి టీడీపీ ప్రచార కార్యక్రమం చేపట్టారు. మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలను వివరిస్తూ ముందుకు సాగారు. చంద్రబాబు విడుదల చేసిన ఈ ఆరు పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మహిళా శక్తి, అన్నదాత, యువగళం నిది, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికి త్రాగు నీరు, పూర్ టూ రిచ్ పథకాలతో ఒకొక్క కుటుంబానికి ఏడాదికి సరాసరి రూ. 1,22,000 అందబోతుందున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నరేంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల జగన్ పాలన నరకయాతన

బడేటి చంటి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**ఏలూరు (చైతన్యరథం) :** గత నాలుగేళ్లలో సీఎం జగన్ విధ్వంసకర పాలనలో అన్ని వర్గాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, నమ్మి ఓట్లు వేసిన వారికి నరకం చూపిస్తున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఆరోపించారు. టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ఏలూరు 19వ డివిజన్ సుందరయ్య కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద నుండి టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తోందో సవివరంగా వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలును తెలియజేశారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ... రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రజల మానప్రాణాలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమం ముసుగులో ప్రభుత్వం ఆర్భాటం చేయడం తప్ప ప్రజలకు అదనంగా ఎటువంటి ప్రయోజనం కలగటం లేదన్నారు. బటన్ నొక్కడం, ఫోటో దిగడం తప్ప సీఎం జగన్ కు అభివృద్ధి చేయడం చేతకాదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసీపీ పాలన చూసి ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఖజానా నిండాలి, మహిళల మెడలో తాళిబొట్లు తెగాలి అన్న చందంగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అబద్ధాలు, దగా, మోసం వైసిపి నాయకుల నిత్యజీవితంలో భాగమైపోయాయని ఆరోపించారు. జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని, అప్పులు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేజిక్కించుకున్న జగన్



తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండకడతామని చెప్పారు. మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించేలా ఉందని ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని బడేటి చంటి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్ బాబు, 19వ డివిజన్ ఇన్‌ఛార్జ్ పైడి వెంకట్రావు, గది అప్పలరాజు, తరపురం సింహాచలం, పిల్లి రాజు, గిన్ని ఎరకన్నా, నక్క కృష్ణ , పేడాడ రమేష్, చిల్లా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రజల నమ్మకం కోల్పోయారు

- తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు వైసీపీ నేతలు

**నందిగామ ( చైతన్యరథం) :** వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజు రోజుకు నమ్మకం పోతుందని, ఆ పార్టీలో నేతలు ఇమడలేక బయటకు వస్తున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యాఖ్యనించారు. శనివారం కంచికచర్ల మండలం, నక్కలంపేట గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీకి చెందిన మాగంటి అబ్బాయి, సొసైటీ ప్రెసిడెంట్ గాంధీ, గ్రామ వైసీపి పార్టీ కన్వీనర్ కర్ల వెంకటేశ్వరరావు, వాలంటీర్ పూర్ణ తదితరులు సౌమ్య సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆమె ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కోగంటిబాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మాగంటి నరసింహారావు (బాబు), మాజీ సొసైటీ అధ్యక్షులు మాగంటి చిన్న పుల్లారావు, వీరభద్రయ్య, గ్రామ



మాజీ సర్పంచ్ తంగిరాల పద్మావతి, వార్డు మెంబర్లు దామినేని భాస్కర్, గనపనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాలతో అన్నివర్గాలకు న్యాయం

- వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ధరల పెరుగుదల
- మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి

**కాకినాడ రూరల్ (చైతన్యరథం)** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల మేనిఫెస్టో అమలుతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ', 'వస్తున్నా- మీ గ్రామానికి-మీ అనంతలక్ష్మీ' 9వ రోజు కార్యక్రమంలో భాగంగా శనివారం పార్టీ నాయకులతో కాకినాడ రూరల్ మండల పరిధిలోని పెనుమర్తి గ్రామంలో పర్యటించి, ఇంటింటా ప్రచారంచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్తిబాబు మాట్లాడుతూ .. ధరలు, పన్నులు, ఛార్జీలు విపరీతంగా పెరగడానికి వైసీపీ పాలకుల అవినీతే కారణమని ధ్వజమెత్తారు. అధికార వైసీపీ ఎన్నికలకు ముందు చెప్పింది ఒకటి, ఇప్పుడు చేస్తుంది మరొకటి అని అన్నారు. ఒక పక్క బటన్లు నొక్కుతూ, మరోపక్క వేలకు వేలు నిరుపేదల నుంచి వసూళ్లు చేస్తూనే వారి జీవనంపై దెబ్బతీస్తున్న వైసీపీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడు అనుభవంతో సంపద సృష్టించి పేదలకు ఉపయెగ పడేలా పథకాలను రూపొందిస్తారని ఆమె పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళలను నిలువునా మోసం చేసిందన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి ఇప్పుడు అ మద్యంపై వచ్చే అదాయంతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో గ్యాస్ ధరలు, బస్సు చార్జీలు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువులు ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. మైనారిటీలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నా యన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి తీవ్ర అన్యాయం చేయటమే కాకుండా వారిపై దాడులు చేయిస్తున్నారని వారు విమర్శించారు. నాడు చంద్రబాబు నాయుడు దేశంలో ఎక్కడాలేని విధంగా బడుగు, బలహీన వర్గాలకు 60 వేల ఎకరాలను రిజిస్ట్రేషన్ చేయించి భూహక్కు కల్పించిన విషయం మరవలేనిదన్నారు. గ్రామాలలో నేతలు సమిష్టిగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. దొంగ ఓట్లను చేర్చి అధికార పార్టీ మరలా అధికారంలోకి రావాలని ప్రయత్నాలు ప్రారంభించిందని చెప్పారు. అన్ని గ్రామాలలో నేతలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హులైన వారిని ఓటు హక్కుకు దరఖాస్తు చేయించాలని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. పరిపాలనా దక్షుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమన్నారు. అంతకు ముందు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంకే వీరబాబు అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశాన్ని, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

- మార్కాపురంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన కందుల నారాయణరెడ్డి -



**మర్కాపురం (చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మర్కాపురం టీడీపీ ఇన్‌ఛార్జ్ కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గంలోని సీతానాగులవరం, సురేపల్లి గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నేను తిరిగి బతికి వస్తానని అనుకోలేదని, ప్రజల ఆశీస్సులు, దేవుని దయ, పెద్దల ఆశీర్వాదంతో తిరిగి ప్రజా జీవితంలోకి వచ్చానని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం, పొదిలి మండలంను వెలుగొండ ఆయుకట్టు పరిధిలోకి తేవడం, మార్కాపురం జిల్లా సాధించడం ఇవే తన జీవిత లక్ష్యాలని కందుల నారాయణరెడ్డి తేల్చిచెప్పారు. పూర్తిగా తాను కోలువడానికి ఇంకా మూడు నెల సమయం పడుతుందని అయినా కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయడానికి ఆరోగ్యం సహకరించకపోయినా మీ ముందుకు వచ్చానని, వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. దొంగ ఓట్ల నమోదుపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## సైకో పోవాలి.. సైకిల్ రావాలి...

- జె కొత్తూరు టీడీపీ నేతలు



**జగ్గంపేట (చైతన్యరథం):** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేసి ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న వైసీపీని ఇంటికి సాగనంపాలని సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జె. కొత్తూరు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతల మాట్లాడుతూ ప్రజలపై అన్ని రకాల రేట్లు పెంచి వీర బాదుడు బాదుతున్న ఈ సైకోకు కాలం చెల్లిందని జగ్గంపేట నియోజకవర్గం జ్యోతుల నెహ్రూ అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ గ్రామం అంతా పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పైడిపాల సూరిబాబు, మల్లిసాల సర్పంచ్ సర్వసిద్ధి లక్ష్మణరావు , సియ్యాదుల సింహాచలం (పెద్ద), యూనిట్ ఇంచార్జి కేసిరెడ్డి శ్రీను,చల్లా రామ్మూర్తి,టీడీపీ ప్రెసిడెంట్ చింతల కన్నారావు, మండల మహిళా అధ్యక్షులురాలు నకిరెడ్డిసూర్యావతి, గ్రామ మహిళా అధ్యక్షురాలు తిప్పన సత్యవతి,వైస్ ప్రెసిడెంట్ సైనం శ్రీను, అడపా మైనర్, గూడుపు నాగేశ్వరావు, గంటా పకీర్,దంట లోవప్రసాద్ టిడిపి యువనేత, బద్ది సురేష్,అడపా తాతాజీ,నకిరెడ్డి శివ,కొరాఠి దుర్గారావు 1వ వార్డు మెంబెర్, రాయుడు శ్రీను, కొఠారి దుర్గాప్రసాద్, నకిరెడ్డి అప్పారావు, గూడుపు అప్పారావు,అడపా గంగాధర్ నక్కా సుబ్బారావు, మంగం చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్ ప్రగతి శూన్యం

- కార్పొరేషన్ అధికారులపై మండిపడ్డ టీడీపీ నేత మోహమ్మద్ నసీర్



**గుంటూరు (చైతన్యరథం) :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సుద్దపల్లిడొంక, ప్రగతినగర్ ప్రాంతాల్లో శనివారం గుంటూరు తూర్పు నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ పర్యటించారు. ప్రగతినగర్‌లో కనీస వసతులు లేమీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయినా అన్ని రకాల పన్నులు వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని నసీర్ మండిపడ్డారు. నగరపాలక సంస్థ కనీస సౌకర్యాలైన త్రాగునీరు, వీధి దీపాల ఏర్పాటు, రహదాల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణాలు అసంపూర్తిగా వదిలివేయడంతో ఈ ప్రాంతమంతా మురికూపంగా మారిపోయిందన్నారు. మురికి నీరు, వర్షపు నీరు, పైపులు పగిలి పోయి, మంచినీళ్ళ కలుషితమౌతున్నాయని అయినా అధికారులు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వర్షా కాలంలో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో చేపట్టక పోవడంతో విషజ్వారాలు ప్రభలుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రవీడి ప్రగతినగర అభివృద్ధిపై దృష్టి సారించాలని నసీర్ డిమాండ్ చేశారు. బాధ్యత గల ఎమ్మెల్యే కనీసం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బట్ట రాజా, శ్రీను నాయక్, గోళ్ళ ప్రభాకర్, రియాజ్,కొనకల్లా సత్యం మహంకాళి నర్సింహారావు, బత్తిన శంకర్, హాఫీజ్, రియాసత్ తదితరులు పాల్గున్నారు.

చైతన్యరథం



# దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం

## వరంగల్ సభలో ప్రధాని మోదీ



వరంగల్: తెలంగాణ రాష్ట్రం కొత్తది కావచ్చు.. కానీ భారతదేశ చరిత్రలో తెలంగాణ, దాని ప్రజల సహకారం ఎల్లప్పుడూ గొప్పదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని మోదీ శనివారం వరంగల్‌లో 6100 కోట్ల రూపాయలతో వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ ప్రజలు గొప్ప సహకారం" అందించారని కొనియాడారు. ఈ రోజు భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడంలో తెలంగాణ ప్రజల పాత్ర గొప్పదని మోదీ అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచం ముందుకు వస్తున్నప్పుడు.. ఎదుగుతున్న భారతదేశం గురించి ఉత్సాహంగా ఉంది.. తెలంగాణ ప్రజలకు అనంతమైన అవకాశాలు ఉన్నాయి అని ప్రధాని అన్నారు. నేటి నయా భారత్‌కు యువ భారత్ ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ భారత్ శక్తితో నిండి ఉంది" అని ఆయన అన్నారు. అభివృద్ధికి అంతులేని అవకాశా లు ఉన్న ఈ సమయాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్క సెకను వెనుకబడినా నష్టపోతామన్నారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాలూ అభివృద్ధిలో పరుగులు తీయాలన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు బీజేపీ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నదంతా మోదీని, కేంద్రాన్ని దుర్భాషలాడడమేనన్నారు. తెలంగాణలో ఈ ఏడాది చివర్లో జరగనున్న ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని స్థానిక ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయని, కాంగ్రెస్ పట్ల ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని మోదీ కోరారు. కాంగ్రెస్ అవినీతిని దేశం మొత్తం చూసిందన్నారు. అయితే బీజేపీని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ ప్రజలు గొప్ప పాత్ర పోషించారని మోదీ కొనియాడారు. వ్యాక్సిన్‌ల తయారీలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారింది, భారతదేశాన్ని స్వావలంబన చేయడం లో ఈ రాష్ట్రం ప్రధాన పాత్ర పోషి స్తోంది. రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయని, ఉద్యోగా లు, అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. తెలంగాణకు కేంద్రం ఇంత చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ఏంచేస్తోందని ప్రశ్నించారు. మీరంతా పోరాడి త్యాగాలు చేసిన తెలంగాణ రాష్ట్రం నేడు ఈ పరిస్థితిని ఎదుర్కోవడం బాధాకరమన్నారు. ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలు చేశారు. వరంగల్ నుండి 24,300 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడానికి రాజస్థాన్‌లోని బికనీర్‌కు ప్రధాని మోదీ బయలుదేరి వెళ్లారు. అమృత్‌సర్ - జామ్‌నగర్ ఎకనామిక్ కారిడార్‌లోని ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే సెక్షన్‌ను, గ్రీన్ ఎనర్జీ కారిడార్ కోసం ఇంటర్-స్టేట్ ట్రాన్స్‌మిషన్ లైన్ మొదటి దశను ప్రధాని జాతికి అంకితం చేస్తారు. బికనీర్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు.

### మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత: గడ్కరీ

దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వరంగల్‌లో ప్రధాని కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతిశక్తి ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటి వరకు రూ.లక్షా పదివేల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో కొన్ని ఇప్పటికే పూర్తి అయ్యాయని, కొన్నిపనులు నడుస్తున్నాయని, కొన్ని పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. 2024 చివరి నాటికి మొత్తం రూ. 2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో తెలంగాణలో రోడ్ల నాణ్యతను మెరుగుపరుస్తామని చెప్పారు. రోడ్లు బాగుంటేనే ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుందన్నారు.

## లోకేష్ పాదయాత్ర నిర్విరామంగా కొనసాగడం అభినందనీయం

**యువగళం 150 రోజులు పూర్తి చేసుకోవడంపై హర్షం వ్యక్తం**

**హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన తెలుగుయువత**

హైదరాబాద్ (చైతన్యరథం): నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 150 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జైరామ్ చందర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఏపీలో వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు నారా లోకేష్‌చేపట్టిన పాదయాత్ర నిర్విరామంగా కొనసాగడం అభినందనీయమన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ఏపీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, దీంతో వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. మరికొన్ని రోజుల్లో 1900కి.మీ మైయిలురాయి చేరుకోవడం శుభసూచికమని, నెల్లూరులో జరుగుతున్న లోకేష్ పాదయాత్రకు తెలంగాణ నుంచి తెలుగుయువత కావలి తరలివెళ్తున్నట్లు పొగాకు జైరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాక్ గూఢచారి వలపు వలలో డీఆర్‌డీఓ శాస్త్రవేత్త

### క్షిపణి రహస్యాల వెల్లడి

పూణె: పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్ వలపువలలో చిక్కుకున్న డీఆర్‌డీఓ శాస్త్రవేత్త ప్రదీప్ కురుల్కర్ మన దేశ రక్షణ వ్యవహారాలకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్ని అమెకు వెల్లడించాడు. అమె పట్ల అకర్షితుడై ఎవరితోనూ పంచుకోకూడని రహస్యాలను ఆమెకు చెప్పేశాడు. దేశ రక్షణకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేస్తున్నాడనే ఆరోపణలపై కురుల్కర్‌ను గత మే 3న అరెస్టు చేశారు. మహారాష్ట్ర పోలీసులకు చెందిన యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటిఎస్) గత వారం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. అందులో విస్తుపోయే వాస్తవాలు మెలుగులోకి వచ్చాయి. పూణేలో పని చేస్తున్న డీఆర్‌డీఓ శాస్త్రవేత్త ప్రదీప్ కురుల్కర్‌కు ఒక




సంవత్సరం క్రితం జారాదాస్ గుప్తా అనే పేరుతో ఒక మహిళ పరిచయం అయింది. తాను లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నట్లు చెప్పుకుని పరిచయం పెంచుకుంది. ఈ క్రమంలో ఇద్దరూ వాయిస్, వీడియో కాల్స్ చేసుకున్నారు. అశ్లీల వీడియోలు పంపించి కురుల్కర్‌ను ఆమె పూర్తిగా వలలో వేసుకుంది. రహస్యమైన రక్షణ ప్రాజెక్టులు, భారత క్షిపణి వ్యవస్థల గురించి ఆమెతో చాట్ చేశాడు. విచారణలో, ఆమె ఐపీ అడ్రస్ పాకిస్థాన్‌కు చెందినదని ఏటీఎస్ చార్జిషీట్‌లో పేర్కొంది. బ్రహ్మోస్, డ్రోన్లు, అగ్ని క్షిపణి, మిలిటరీ బ్రిడ్జింగ్ వ్యవస్థకు సంబంధించిన రహస్య మరియు సున్నితమైన సమాచారాన్ని పాకిస్తాన్ ఏజెంట్‌కు అందించారని పేర్కొంది. ఇద్దరూ జూన్ 2022 నుండి డిసెంబర్ 2022 వరకు కాంటాక్ట్‌లో ఉన్నారు. అతని కార్యకలాపాలు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించిన తర్వాత డీఆర్‌డీఓ అంతర్గత దర్యాప్తు ప్రారంభించే ముందు, ప్రదీప్ కురుల్కర్ ఫిబ్రవరి 2023లో జారా నంబర్‌ను బ్లాక్ చేశాడు. ప్రస్తుతం కురుల్కర్ జుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

## పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో హింస

### 11 మంది మృతి



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్లో శనివారం జరిగిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ హింసాత్మకంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన హింసాత్మక సంఘటనల్లో కనీసం 11 మంది మృతి చెందారు. వందలాది మంది గాయపడ్డారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో బ్యాలెట్ బాక్సులను ధ్వంసం చేశారు. 2024 పార్లమెంటు ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీల బలాబలాలకు పరీక్షగా మారిన ఈ ఎన్నికలను అన్ని పార్టీలూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడాయి. భారీగా కేంద్రబలగాలు మోహరించినప్పటికీ ఈ స్థాయిలో హింస జరగటం ఆందోళన కలిగిస్తోంది. మరణించిన వారిలో ఆరుగురు తృణమూల్ సభ్యులు, బిజెపి, లెఫ్ట్, కాంగ్రెస్, ఐఎస్ఎఫ్‌లకు చెందిన ఒక్కొక్కరు, రాజకీయ గుర్తింపు లేని మరో వ్యక్తి ఉన్నట్లు అధికారులు తెలిపారు. భద్రతకు సంబంధించి కేంద్ర బలగాల భారీ వైఫల్యం వైఫల్యమే ఈ స్థాయిలో హింసకు కారణమని అధికార తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని 73,887 స్థానాల్లో ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభమైంది, 22 జిల్లా పరిషత్‌లు, 9,730 పంచాయతీ సమితులు, 63,229 గ్రామ పంచాయతీ స్థానాల్లో దాదాపు 2.06 లక్షల మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 36.66 శాతం ఓటింగ్ నమోదైంది. గవర్నర్ సీవీ ఆనంద బోస్ ఉత్తర 24 పరగణాల జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. హింసలో గాయపడిన ప్రజలను పరామర్శించారు. అక్కడక్కడా ఓటర్లతో సంభాషించారు. జూన్ 8న ఎన్నికలు ప్రకటించిన రోజు నుంచి బెంగాల్ అంతటా పెద్దఎత్తున హింస జరుగుతూనే ఉంది. పోలింగ్‌కు ముందు జరిగిన హింసలో ఒక యువకుడితో సహా 15 మంది మరణించారు.

తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ తృణమూల్ ప్రచారానికి నాయకత్వం వహించారు. 2013 పంచాయతీ ఎన్నికల్లో తృణమూల్ 85 శాతానికి పైగా సీట్లు గెలుచుకుంది. 2018 గ్రామీణ ఎన్నికలలో పోటీ లేకుండా దాదాపు 34 శాతం సీట్లు తృణమూల్ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఈ సారి పోటీ తీవ్రంగా ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, జాతీయ ఉపాధ్యక్షుడు దిలీప్ ఘోష్, ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి బిజెపి ప్రచారానికి నాయకత్వం వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్ రంజన్ చౌదరి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలీం తమ పార్టీల వ్యూహాలకు నాయకత్వం వహించారు. ఉత్తర, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో పరిమిత ఉనికిని కలిగి ఉన్న ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ నాయకుడిగా పార్టీ ప్రచారానికి ఎమ్మెల్యే నౌసాద్ సిద్దిఖీ నాయకత్వం వహించారు. బెంగాల్ అంతటా 65,000 మంది కేంద్ర పోలీసు సిబ్బంది, 70,000 మంది రాష్ట్ర పోలీసు సిబ్బందిని మోహరించారు. "ప్రజలు ఓటు వేస్తారు, కేంద్ర బలగాలకు కాదు అనే విషయాన్ని బిజెపి మరచిపోయినట్లుంది. బిజెపికి ప్రజల మద్దతు లేకపోతే, ఎన్ని కేంద్ర బలగాలను కోరినప్పటికీ, ఫలితాల్లో మార్పు ఉండబోదని అని తృణమూల్ అభిషేక్ బెనర్జీ అన్నారు.



### వరి నాట్లు వేసిన రాహుల్‌గాంధీ

సోనిపట్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రైతుగా మారారు. హర్యానా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ రైతులతో కలిసి వ్యవసాయ పనులు చేశారు. ట్రాక్టర్‌తో దుక్కిదున్ని వరినాటేశారు. ఉదయం హర్యానాలోని సోనిపట్‌లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన పొలంలోకి దిగి ట్రాక్టర్‌తో దుక్కి దున్నారు. నాట్లేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు,వీడియోలను కాంగ్రెస్ తమ ట్విటర్ ఖాతాలో పంచుకోగా ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి. ఢిల్లీ నుంచి సిమ్లా వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో సోనిపట్‌లో ఆగారు. బరోడా, మదీనాలోని పలు గ్రామాల్లో తిరిగిన ఆయన పొలం పనుల్లో ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత పొలంలోకి దిగి ట్రాక్టర్ నడిపారు. రైతులతో కలిసి వరి నాట్లేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత నుంచి రాహుల్ ఈ మధ్య కాలంలో అనేక రంగాలకు చెందిన ప్రజలతో మమేకమవుతున్నారు. ఇటీవల ఢిల్లీ-చండీగఢ్ హైవేపై ట్రక్కు నడిపి లారీ డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన ఆతర్వాత ఓ మెకానిక్ దుకాణంగా బండిని రిపేర్ చేస్తూ కన్పించారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన సమయంలోనూ రాహుల్ ట్రక్కులో ప్రయాణించిన విషయం తెలిసిందే. కాగా గత లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ రాహుల్ ట్రాక్టర్ నడిపారు.

## రోడ్లపై విరిగిపడిన కొండచెరియలు

### అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత

శ్రీనగర్: జమ్ము, కాశ్మీర్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. భారీవర్షాల కారణంగా కొండ చెరియలు విరిగిపడి రోడ్లు కొట్టుకుపోవటంతో జమ్మూ-శ్రీనగర్ హైవేమూసివేశారని అధికారులు



తెలిపారు. పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తాల్, నున్వాన్‌బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. వీరిలో చాలా మంది తెలుగువారు కూడా ఉన్నట్లు సమాచారం. రాంబన్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీవర్షం కారణంగా కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదారిపై రెండు సొరంగాలను కలిపే రహదారి కొట్టుకుపోయింది. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ రోడ్ల పునరుద్ధరణ, దెబ్బతిన్న విభాగాలను మరమ్మతు చేయడం వంటి పనులు జరుగుతున్నాయని



ట్రాఫిక్ విభాగం అధికారి తెలిపారు. పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు హైవేపై ప్రయాణించవద్దని సూచించారు. ఆదివారం వరకు జమ్మూ కాశ్మీర్ అంతటా ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కార్యాలయం అంచనా వేసింది.

## రసాయన ఆయుధాలన్నీ నిర్వీర్యం

న్యూయార్క్: ప్రపంచంలోని రసాయన ఆయుధాలు అన్నీ నిర్వీర్యం అయ్యాయని అని ప్రపంచ రసాయన ఆయుధాల నిఘా సంస్థ శుక్రవారం తెలిపింది. విషపూరితమైన రసాయన ఆయుధాలను పూర్తిగా వదిలించుకున్నట్లు అమెరికా వెల్లడించిన తర్వాత ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్(ఓపీసీడబ్ల్యు) ఈ ప్రకటన చేసింది. కెంటకీలోని యుఎస్ ఆర్మీ ఫెసిలిటీ..బ్లూ గ్రాస్ ఆర్మీ డిపో దశాబ్దాల నాటి నిల్వలను నాశనం చేసిందని, 1997లో ప్రపంచాన్ని రసాయనఆయుధాల నుండి విముక్తి చేయడానికి ప్రారంభించిన ప్రయత్నాన్ని ఇప్పటికి పూర్తిచేసినట్లు అమెరికా అధ్యక్షుడు జోబిడెన్ కూడా ప్రకటించారు. కాగా ప్రకటిత రసాయన ఆయుధాల నిల్వలన్నింటినీ నాశనం చేయడం ఒక ముఖ్యమైన మైలురాయి అని ఓపీసీడబ్ల్యు చీఫ్ ఫెర్నాండో అరియాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయన ఆయుధాలు కలిగిఉన్న చివరి దేశం అమెరికా ప్రకటన తరువాత ప్రకటిత రసాయన ఆయుధాల నిల్వలన్నీ తిరిగి వాడటానికి వాలులేని విధంగా ధ్వంసమైనట్లు నిర్ధారణ అయిందని ఓపీసీ డబ్ల్యు తెలిపింది.

## కారులో మర్చిపోయిన పాప ఎండవేడికి, ఊపిరాడక మృతి

### తల్లిదండ్రులపై కేసు

అమెరికాలోని ఒక జంటను తమ 18 నెలల కుమార్తెనుకారులో వదిలేసి,మర్చిపోయి ఆమె మరణానికి కారణమయ్యారంటూ పోలీసులుఅరెస్టు చేశారు. తీవ్రనేరమైన హత్యకుపాల్పడ్డారని అభియోగాలు మోపారు. జులై 4వ తేదీన పార్టీ తర్వాత ఆ జంట ఇంటికి తిరిగివచ్చి తమ పాపను కారులోనే వదిలేసి ఇంట్లోకి వెళ్లిపోయారు. తెల్లవారు జామున 3 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు పాప కారులోనే ఉండిపోయింది.ఊపిరాడక, ఎండ వేడికి తట్టుకోలేక పాప మృతిచెందింది. తల్లిదండ్రులు జోయెల్,జాజ్మిన్ రోండన్ 9సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారి ముగ్గురు పిల్లలతో కలిసి జులైనాలుగవ పార్టీకి హాజరయ్యారు. మరుసటి రోజు తెల్లవారు జామున దాదాపు 3గంటల వరకు బయటే ఉన్నారు. తిరిగి వచ్చిన తర్వాత, జాజ్మిన్ పెద్ద పిల్లలను ఇంట్లోకి తీసుకెళ్లి, 18నెలల పాపను లోపలికి తీసుకురావాలని తన భర్తకు చెప్పింది. ఆ సమయంలో కారు డోర్‌లలో ఒకటి తెరిచి ఉందని మిస్టర్ జోయెల్ చెప్పాడు.ఆహారపు ట్రేలను అతను ఇంటి లోపలకి తీసుకువెళ్లి తిరిగి బయటికి వచ్చినప్పుడు, కారు నాలుగు తలుపులు మూసివున్నట్లు అతను చూశాడు.దీంతో అతని భార్యఅప్పటికే పసి బిడ్డను లోపలికి తీసుకు వచ్చిందని భావించాడు. అతను లోపలికి వెళ్లి పడుకున్నాడు. పాపను లోపలికి తీసుకువచ్చారా అని భర్తలేదా భార్య ఒకరినొకరు అడగి తెలుసు కోకుండా నిద్రపోయారు అని పోలీసులు తెలిపారు.మరుసటిరోజు ఉదయం, సుమారు 11గంటలకు, జోయెల్ పనికి సిద్ధమవుతుండగా, అతను పిల్లలలో ఒక రిని బెడ్‌రూమ్‌లో పాపఎక్కడా అని అడిగాడు. కన పడకపోయే సరికి పాప కోసం వెతకడం ప్రారం భించాడు. బయటికి వెళ్లి పూర్తి ఎండలో ఉన్న కారులో వెతకగా పాప కారులో కనిపించింది.

కదలకుండా ఉన్న పాపను దంపతులు ఆసుపత్రికి తరలించగా ఆమె చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు.ఆరోజు హీట్‌ఇండెక్స్105ఫారెన్ హీట్ డిగ్రీలుగా నమోదైందని పోలీసులు తెలిపారు. పాప మరణానికి కారణం ఎండలో కారులో వదిలివేయడంవల్ల హైపర్థెర్మియా కారణంగా నిర్ధారించారు.ఈసంఘటన తర్వాత, ఆ దంపతులను పోలీసులు డ్రగ్స్ పరీక్షచేయించారు. జోయెల్‌మెత్, గంజాయి,ఆల్కహాల్‌కు తీసునున్నట్లు,జాజ్మిన్.. గంజాయి, ఆల్కహాల్ తీసుకున్నట్లు పరీక్షల్లో తేలింది.ఈ జంటపై ఇప్పుడు చిన్నారిని దారుణంగా హత్య చేసినట్లు అభియోగాలు మోపారు.వారిని గురువారం అదుపులోకితీసుకుని పోల్క్‌కౌంటీ జైలుకు తరలించారు. మరోవైపు దంపతుల ఇతర పిల్లలను బంధువుల వద్ద ఉంచారు.

## ఉక్రెయిన్ యుద్ధంలో ఇప్పటికి 9,000 మందికి పైగా పౌరులు మృతి



న్యూయార్క్: గత 500 రోజులుగా ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న యుద్ధం కారణంగా ఇప్పటికి 500 మంది పిల్లలు సహా 9,000 మందికి పైగా పౌరులు చనిపోయారని, ఉక్రెయిన్‌లోని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల పర్యవేక్షణ మిషన్ (హెచ్‌ఆర్‌ఎంఎంయూ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది, అయితే UN ప్రతినిధులు ఇంతకుముందు నిజమైన గణనకు అవకాశం ఉందని చెప్పారు. చాలా ఎక్కువగా ఉంటుంది. 2022 కంటే సగటున ఈ సంవత్సరం మృతుల సంఖ్య తక్కువగా ఉండగా, మే, జూన్ లలో ఈ సంఖ్య మళ్లీ పెరగడం ప్రారంభించింది. జూన్ 27న తూర్పు ఉక్రెయిన్‌లోని క్రామాటోర్స్క్‌పై జరిగిన క్షిపణిదాడిలో నలుగురు చిన్నారులతో సహా 13 మంది పౌరులు మరణించారు.

గురువారం తెల్లవారుజామున జరిగిన క్షిపణి దాడిలో పశ్చిమనగరమైన ఎల్వివ్‌లోని భవనాల శిథిలాలలో 10మృతదేహాలను కనుగొన్నారు. కనీసం 37మంది గాయపడ్డారు. దేశంపై రష్యాదాడి ప్రారంభించినప్పటి నుండి తన నగరంలో పౌర మౌలిక సదుపాయాలపై జరిగిన అతిపెద్ద దాడి అని నగర మేయర్ ఆండ్రీ సడోవి అన్నారు. 50కి పైగా అపార్ట్‌మెంట్లు నాశనమయ్యాయి, ఎల్వివ్ పాలిటెక్నిక్ విశ్వవిద్యాలయంలోని డార్మిటరీ దెబ్బతిందని చెప్పాడు. వరల్డ్ హెరిటేజ్ కన్వెన్షన్ ద్వారా రక్షించ బడిన ప్రాంతంలో దాడి చేయడం కూడా ఇదే మొదటసారని, చారిత్రక భవనాన్ని రష్యాధ్వంసం చేసిందని యునెస్కో తెలిపింది. రష్యా క్రమం తప్ప కుండా ఉక్రెయిన్‌పై విచక్షణారహిత ఫిరంగి, క్షిపణి కాల్పులతో సహా వైమానిక దాడులతో బాంబులు వేస్తోంది. ఈ దాడులు.. మౌలిక సదుపాయాలు, సరఫరా మార్గాలను కూడా లక్ష్యంగా చేసుకున్నాయి, పౌరులకు విద్యుత్, నీటిని సౌకర్యాలు కూడా అందటం లేదు. బుచా, మారియుపోల్ నగరాలు గత సంవత్సరం రష్యా దురాగతాలకు నిలయంగా మారాయి, అక్కడ జరిగిన మారణకాండల నివేదికలు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. బుచా పట్టణం రష్యా నియంత్రణలో ఉన్నప్పటి నుండి మార్చి మధ్య నుండి ఒకే వీధిలో అనేక మృతదేహాలు పడి ఉన్నాయని ఉపగ్రహ చిత్రాలు తరువాత చూపించాయి. మాస్కో దళాలు బుచాలో వందలాది మందిని చంపేశాయని ఉక్రేనియన్ అధికారులు చెప్పారు.

## భార్య మెదడును తినేసి.. పుర్రెను యాష్‌ట్రేగా వాడుకుని..

### మెక్సికోలో దారుణం

ప్యూబ్లో: మెక్సికోలో అల్వారో అనే వ్యక్తి తన భార్యను చంపేసి, అమె మెదడును తిన్నాడనే ఆరోపణపై అరెస్టు చేశారు. 32 ఏళ్ల అతన్ని జూలై 2న ప్యూబ్లోలోని అతని ఇంటి నుండి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వృత్తిరీత్యా బిల్డర్ అయిన అల్వారో జూన్ 29న నిషేధిత మత్తు పదార్థాలు సేవించి, అ మత్తులో తన భార్యను హత్య చేశాడు. శాంటా ముర్టే (మృత్యు దేవత), దెయ్యం తనను ఈ నేరం చేయమని ఆదేశించినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు తెలిసింది.

అల్వారో మరియా, మోంట్సెరాట్(38) ఒక సంవత్సరం కిందటే వివాహం చేసుకున్నారు. వారికి 12 నుండి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల



ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. నిందితుడు మాదక ద్రవ్యాల మత్తులో తన భార్య మెదడులో కొంత భాగాన్ని తిన్నాడని, అమె పగిలిన పుర్రెను యాష్‌ట్రేగా ఉపయోగించినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. బాధితురాలి మృతదేహాన్ని ముక్కలు చేసి ప్లాస్టిక్ సంచిలో ఉంచాడు. హత్య జరిగిన రెండు రోజుల తరువాత, నిందితుడు తన నేరాన్ని అంగీకరించడానికి తన సవతి కుమార్తెలలో ఒకరికి ఫోన్ చేసాడు. నేను ఇప్పటికే మీ అమ్మని చంపి బ్యాగ్‌లో ఉంచాను. వచ్చి మీ అమ్మని తీసుకెళ్లు అని అతను తన కుమార్తెకు చెప్పాడు. ఆ వ్యక్తి తన కుమార్తె శరీరాన్ని కొడవలి, ఉలి, సుత్తితో ఛిద్రం చేశాడని మృతురాలి తల్లి మరియా అలిసియా మోంటియెల్ సెరాన్ తెలిపారు. అతను డ్రగ్స్ తీసుకుని ఆ మత్తులో ఇదంతా చేశాడు. అతనికి మానసిక సమస్యలు ఉన్నాయని నేను భావిస్తున్నాను అని సెరాన్ చెప్పారు. పైగా కొద్ది రోజులుగా బాధితురాలి కుమార్తెలను శారీరకంగా, లైంగికంగా వేధిస్తున్నాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఇదిలావుండగా, పోలీసులు విచారణలో వారి ఇంటిలో చేతబడి పీఠాన్ని కూడా కనుగొన్నారు.


## 19 మంది ప్రయాణికులను వదిలేసి వెళ్లిన విమానం

### బరువు ఎక్కువైనందునే అని వివరణ

లండన్: బ్రిటీష్ విమానయాన సంస్థ ఈజీజెట్ 19 మంది ప్రయాణికులను రన్‌వేపై వదిలిపెట్టి వెళ్లిపోయింది. విమానం టేకాఫ్ చేయడానికి బరువు ఎక్కువ అవటం వల్లనే అలా చేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చింది. లాంజరాటే విమానాశ్రయం నుండి లివర్‌పూల్‌లోని జాన్ లెన్నాన్ ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లాల్సిన విమానం భారీ బరువుతో పాటు తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఆలస్యమైంది. ఈజీజెట్ విమానం రాత్రి 9:45 గంటలకు బయలుదేరాల్సి ఉంది, అయితే రాత్రి 11:30 గంటల వరకు అది టేకాఫ్ కాలేదు. వీడియోలో పైలట్ విమానం ఎందుకు టేకాఫ్ కాలేదో పరిస్థితిని వివరించాడు. భారీ ఎయిర్‌క్రాఫ్ట్ కావటం, చిన్న రన్‌వే, వాతావరణ పరిస్థితులు మూడు ప్రధాన అడ్డంకులు అని ఆయన చెప్పారు. ప్రయాణికులను ఉద్దేశించి పైలెట్ మాట్లాడుతూ రోజు ఇక్కడికి వచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు.. మీతో చాలా మంది ఉన్నారు.. ఇది చాలా బరువైన విమానం.. టేకాఫ్ అవటానికి ఇబ్బందిగా ఉంది అని చెప్పాడు. భారీ విమానం చాలా చిన్న రన్‌వేతో, ప్రస్తుత అననుకూల పరిస్థితులతో కలిపి, విమానం టేకాఫ్ చేయడానికి చాలా బరువుగా ఉంది. నేను నా సీనియర్ ఆఫీసర్‌తో కూర్చున్నాను.. మాకు ఇందులో చాలా అనుభవం ఉంది... ప్రయాణికు భద్రత మా ప్రథమ ప్రాధాన్యతగా, ప్రస్తుత పరిస్థితులతో, ఈ విమానాన్ని మనం గాలిలో నడిపించే అవకాశం లేదు. అనేక అంశాలు ఉన్నాయి అని చెప్పాడు. అనంతరం విమానాన్ని తేలికపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించడానికి ఒక మార్గం దానిని కొద్దిగా తేలికగా మార్చడం. అందువల్ల కొందరు ప్రయాణికులను వదిలెయ్యక తప్పటం లేదంటూ 19 మంది ప్రయాణికులను వదిలేసి విమానాన్ని టేకాఫ్ చేసుకుని వెళ్లిపోయాడు.



ఎన్నికల ముందు




తండ్రిని పెట్టాడు

ఎన్నికల తరువాత




తండ్రిని వెనక్కి నెట్టి, తన ఫోటో పెట్టాడు

ఇప్పుడు




తండ్రిని పూర్తిగా లేపేసి తన ఫోటో పెట్టాడు